
సాక్షి 24|7

విజయనగరం

ఆదివారం 20-8-2017



SUNDAY SPECIAL

ఏఓబీలో ఎర్రదండు

చుట్టూ పచ్చదనం పరుచుకున్న విశాలమైన పర్వతాలు.. వాటిమధ్యలో దట్టమైన అడవులు... ఇవీ మావోయిస్టుల మనుగడకు స్థావరాలు. ఎదురు దెబ్బలు తింటున్నా... మరింత ఎత్తుకు ఎదగాలనే లక్ష్యం. ఏజెన్సీలో పట్టు నిలుపుకోవాలన్న వ్యూహం. గిరిజనుల్ని తమ దారికి తెచ్చుకునే యత్నం. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలనే ఆశయం. ఆ నేతల్లో కొనసాగుతూనే ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ... అప్పుడప్పుడు తమకు నిత్య శత్రువులైన రక్షణ దళాలకు సవాల్ విసురుతూ... పడుతూ... లేస్తూ... ఉద్యమానికి ఊపిరి పోస్తున్న ఎంతోమంది వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఆంధ్రా ఒడిశా సరిహద్దుకు సన్నిహితులుగా... విలక్షణ జీవనం గడిపే సాయుధ దళాలుగా... అందరికీ ఆసక్తిగొలిపే మావోయిస్టుల జీవన శైలిపై ప్రత్యేక కథనం.

– సాక్షి ప్రతినిధి, విజయనగరం

- మావోయిస్టుల కంచుకోటగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు
- జిల్లాలోనూ బలం పుంజుకునేందుకు వ్యూహం
- వరుస దెబ్బలను తట్టుకుని బలంపెంచుకునే ఎత్తులు
- ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకుని అడుగులు
- భద్రత విషయంలోనూ మారిన వ్యూహం

- 2లో

ఏఓబీలో మావోయిస్టుల సమావేశం

ఏఓబీలో ఎర్రదండు





సాక్షి ప్రతినిధి, విజయనగరం:

పచ్చని అడవిలో అడపా దడపా తుపాకీ గుళ్ల మోత మోగుతుంది. అరుణ కిరణాలు ఖాకీల తూటాలకు నేలకొరుగుతున్నాయి. కొందరిని అంతమొందిస్తే ఉద్యమం ఆగిపోదనీ... ఎన్‌కౌంటర్‌లు ఎన్ని జరిగినా... మరింత ఉత్తేజంతో ముందుకు సాగుతుందనీ... చాటి చెప్పేందుకు మావోయిస్టు అగ్రనేతలు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోయిన విప్లవ వీరుల వారసులుగా తుపాకీ చేతపట్టి దళం వైపు అడుగులు వేయమంటూ గిరిజనులకు పిలుపునిస్తూనే ఉన్నారు. జిల్లాలోని సాలూరు, మక్కువ, పాచిపెంట, కొమరాడ, గుమ్మలక్ష్మీపురం వంటి మండలాలను ఆనుకుని ఉన్న ఏఓబీ సరిహద్దు అటవీ ప్రాంతం నివురుగప్పిన నిప్పులా... మావోల కంచుకోటగా... నిత్యం ఏదో ఒక సంఘటనతో కలవరపడుతూనే ఉంటోంది.

అప్పుడప్పుడు ఎక్కడో ఒక చోట...

ఏఓబీ కేంద్రంగా ఏజెన్సీలో దళం దశాబ్దాలుగా ఉద్యమం సాగిస్తోంది. ప్రారంభంలో ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు లేవు. ప్రజా కోర్టులో గిరిజనుడిని చంపేందుకు యత్నిస్తే... దళ సభ్యులపైనే దాడి చేసి గిరిజనులే ఇద్దరిని హతమార్చడం వంటి సంఘటనలు ఆ ఉద్యమాన్ని ప్రశ్నార్థకం చేశాయి. మరోవైపు దళ సభ్యుల లొంగుబాట్లు కుంగదీశాయి. ఒకప్పుడు విజయనగరం జిల్లా సరిహద్దు మండలాల్లో విస్తృతంగా కొనసాగిన మావోయిస్టు కార్యకలాపాలు క్రమంగా కనుమరుగయ్యాయి. అలాగని పూర్తిగా సమసి పోలేదు. అప్పుడప్పుడు... ఏదో ఒక సందర్భంలో తామున్నామంటూ ఏదో ఒక సంఘటనతో ఉనికిని చాటుకుంటున్నారు. పోలీసులకు సవాల్ విసురుతూ ముందుకు సాగుతున్నారు.

ఆదినుంచీ వ్యూహాత్మక భద్రత

మావోయిస్టుల కార్యకలాపాలన్నీ ఆశ్యర్యంగా, ఆసక్తిగా ఉంటాయి. ముఖ్యంగా వారి భద్రతా విధానాలు. ఏఓబీకి కేంద్ర కమిటీ సభ్యులు వచ్చినప్పుడు, పోలీసులు తమ శిబిరాలపై దాడులు చేసినప్పుడు మావోయిస్టులు మూడంచెల భద్రత విధానాన్ని అనుసరిస్తుంటారు. అయితే దానిలో లోపాలపై ముఖ్య నేతలు కొంత కాలం క్రితం సమీక్ష చేశారు. ఒకప్పుడు మావోయిస్టులు ఏ ప్రాంతానికి వచ్చినా ఒకే చోట ఉండే వారు. దీనిని వారి బాషలో డెన్‌గా పిలుస్తారు. డెన్‌కు నలువైపులా నలుగురు సెంట్రీలను మాత్రమే ఉంచేవారు. దీనివల్ల పోలీసులు వారి స్థావరాలపై సులువుగా దాడులు చేసేవారు. ఈ సారి దానికి భిన్నంగా వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. కొత్త వ్యూహం ప్రకారం.. డెన్‌లో కొందరు ఉంటే దాదాపు 25 మంది వరకు రక్షణ సెంట్రీల మాదిరిగా నాలుగు వైపులా ఉంటారు. తూర్పుగోదావరి–విశాఖ సరిహద్దు ప్రాంతంలో ఛత్తీస్‌గఢ్, ఈస్టు డివిజన్‌కు చెందిన దళ సభ్యులకు దీనిపై శిక్షణ కూడా ఇస్తున్నారు.

సరికొత్త సమాచార విధానం

సాధారణంగా మావోయిస్టులు సమాచార మార్పిడికి సంప్రదాయ పద్ధతులనే ఎక్కువగా ఆచరిస్తుంటారు. ముఖ్యంగా కోడ్ భాషలోనే వారి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతుంటాయి. కొరియర్ల ద్వారా కోడ్ భాషలో సమాచారం పంపుకోవడం వల్ల పోలీసులకు చిక్కినా విషయం బయటకు రాదు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక సమాచార వ్యవస్థ అందుబాటులోకి వచ్చి కోడ్ భాషకు బదులు వాకీ టాకీలు, వైర్‌లెస్ పరికరాలు, స్మార్ట్‌ఫోన్లు వినియోగిస్తున్నారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మావోయిస్టుల స్థావరాలనూ పోలీసులు సులభంగా కనిపెట్టగలుగుతున్నారు. ఈ మధ్య కాలంలో మారుమూల అటవీ ప్రాంతాల్లోని మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాల్లో కూంబింగ్ జరగడానికి ఇదే కారణం. ఒకప్పుడు మీడియాకు సమాచారం చెప్పాలంటే విలేకరులను అడవిలోకి తీసుకువెళ్లి మాట్లాడే వారు. ఇప్పుడు సీడీలు చేసి మరీ పంపిస్తున్నారు. కరపత్రాలు, బ్యానర్ల విషయంలోనూ ఆధునిక ప్రింటింగ్ పద్ధతులను వాడుతున్నారు.

దళపతిగా చలపతి

అనంతపురం జిల్లాకు చెందిన రామచంద్రారెడ్డి అలియాస్ చలపతి ఈస్ట్ డివిజన్ కార్యదర్శిగా ఉండేవారు. ఆయనే ఇప్పుడు మావోయిస్టు పార్టీకి ఏఓబీలో దళపతి అయ్యారు. ప్రస్తుతం ఆయన ఏఓబీ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. మావోయిస్టు నేతలు కుడుముల రవి, బాకూరు వెంకటరమణ, చలపతి ఉన్నంతకాలమే ఏఓబీతో పాటు జిల్లాలో మావోయిస్టు ఉద్యమం ఉంటుందని అధికారులు చెబుతుండేవారు. వారు ముగ్గురూ లేకపోతే 90శాతం తుడిచిపెట్టుకుపోయి నామమాత్రంగా మిగులుతుందనేవారు. ఈ ముగ్గురిలో రవి, వెంకటరమణ ఇప్పుడు ప్రాణాలతో లేరు. ఇక మిగిలింది చలపతి మాత్రమే. ఇటీవలే జాంబ్రిని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులు చలపతిని టార్గెట్ చేశారు. డిప్యూటీ కమాండర్ వంతల మల్లేష్ లొంగుబాటుతో పోలీసుల దృష్టి కూడా ఈ ప్రాంతం నుంచి పక్కకు మళ్లడంతో చలపతి ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా మార్చుకున్నాడని తెలుసుకున్న పోలీసులు చేసిన దాడిలో అతను తప్పించుకున్నాడున్నారు.

జిల్లాలో చెరగని గుర్తులు:

- 2011 మే 15న మక్కువ మండలం యర్ర సామంత వలస, దుగ్గేరు గ్రామాల్లో ఏఓబీ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని గ్రీన్‌హంట్ తిప్పికొట్టాని బ్యానర్లు కట్టారు. అదే ఏడాది జూలై 28న యర్ర సామంత వలస గ్రామంలో మరో బ్యానర్ కట్టారు.
- 2011 ఏప్రిల్ 24న చెక్కవలస రిజర్వ్ ఫారెస్ట్‌లో మావోయిస్టుల భారీ డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత బీఎస్‌ఎన్‌ఎల్ టవర్‌ను మావోలు పేల్చేశారు. పనసబద్ర గ్రామంలో కురువు దాడి చేశారు.
- 2012 ఫిబ్రవరి 17న దుగ్గేరు గ్రామంలో రామమందిరం వద్ద శ్రీకాకుళం కొరాపుట్ కమిటీ పేరుతో గోడపత్రిక అతికించారు.
- 2016 మార్చి 22న సాలూరు మండలం కురుకుట్టి పంచాయతీ జాకరవలస గ్రామానికి చెందిన పూసూరి వెంకటరావు(35)ను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హతమార్చారు.
- రాంఘడ్ ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారంగా 2017 ఫిబ్రవరి ఒకటో తేదీన సాలూరు– జయపూర్ 26వ జాతీయ రహదారి ముంగిరిగుమ్మి వద్ద కల్వర్టు కింద అమర్చిన పైపు లైన్ డిటొనేటర్ ద్వారా బీఎస్‌ఎఫ్ జవాన్లతో వస్తున్న పోలీసు జీపును మావోయిస్టులు పేల్చారు. ఇందులో 13 మంది జవాన్లు ప్రయాణిస్తుండగా ఏడుగురు మృతి చెందారు.

ఆయుధాలకోసం...

మావోయిస్టులు తమకు అవసరమయ్యే ఆయుధాలను, ఆయుధ తయారీ సామాగ్రిని మన్యంలో వ్యాపారాలు, కాంట్రాక్టు పనులు చేసే వారి నుంచే సమకూర్చుకుంటున్నారనే విషయం చాలా కాలం క్రితమే బయటపడింది. కొద్ది నెలల క్రితం తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన ఇద్దరు కాంట్రాక్టర్లు ఆయుధాలను మావోయిస్టులకు చేర్చేందుకు ప్రయత్నించి పోలీసులకు దొరికారు. హార్డ్‌వేర్ వ్యాపారం చేసే వ్యక్తి మావోలకు ఆయుధ తయారీ సామాగ్రి చేరుస్తున్న విషయం కూడా వెలుగుచూసింది. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి మావోయిస్టులను రప్పించి కేడర్‌ను పెంచుకోవడంతో పాటు అగ్రనాయకత్వంలోనూ మార్పులు చేశారు.



సాంకేతిక పరిజ్ఞానంపై పెరుగుతున్న పట్టు

మారుతున్న కాలానికి అనుగుణంగా మావోయిస్టులు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఏఓబీలో చెడ్డా భూషణం గురించి తెలియని వారుండరు. ఆయన ఉద్యమంలో ఉన్నంత వరకూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా ఉండేది. అందుబాటులో ఉన్న ఏ ఎలక్ట్రానిక్ పరికరాన్ని వదలకుండా వినియోగించేవారు. ఆధునిక ఆయుధాలనూ వాడేవారు. ఆయన జైలుకెళ్లిన తరువాత ఇప్పుడు కుడుముల రవి, చలపతి వంటి వారు ఆ స్థానాన్ని భర్తీ చేస్తున్నారు. ఉద్యమ బలోపేతానికి జరిగే సభలు, సమావేశాలకు గిరిజనులను, యువతను సమీకరించేందుకు ఆధునిక పరిజ్ఞానాన్ని రవి ఎక్కువగా వినియోగిస్తారంట. చలపతి తన భార్యతో సెల్ఫీలు దిగి ల్యాప్‌టాప్‌లో భద్రపరుచుకోవడం తెలిసిందే. దాని ద్వారానే ఆయన ఎలా ఉంటారో కూడా ప్రపంచానికి తెలిసింది సెల్ఫీ వల్లనే.

గుర్తింపుకార్డులతో బహుళ ప్రయోజనాలు



సీనియర్ సిటిజన్‌లకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్న చదలవాడ, తదితరులు

విజయనగరం మున్సిపాలిటీ: సీనియర్ సిటిజన్‌లుగా ప్రభుత్వం జారీ చేసే గుర్తింపు కార్డులను కలిగి ఉండడం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని అప్పీలేట్ ట్రిబ్యునల్ మెంబర్ చదలవాడ ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో అప్పీలేట్ ట్రిబ్యునల్ క్లినిక్‌లో వయోజనలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుర్తింపు కార్డుల ద్వారా ప్రయాణ సమయాల్లో రాయితీలు, పింఛన్లు పొందవచ్చన్నారు. జిల్లా ప్యానెల్ అడ్వకేట్ పి.వి.వరలక్ష్మి మాట్లాడుతూ, ఇబ్బందులు ఎదుర్కొనేవారు ప్రతి శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు వరకు అప్పీలేట్ ట్రిబ్యునల్ ఫర్ సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇంటి నుంచి రాలేని వారు 9966979712, 9848348160 నంబర్లను సంప్రదించాలన్నారు.

ట్యాంపరింగ్ కింగ్‌పై చర్యలకు సిఫార్సు

- నివేదికకోసం ఏడీని ఆదేశించిన జిల్లా కలెక్టర్

సాక్షి ఎఫెక్ట్..

విజయనగరం కంటోన్మెంట్: ట్యాంపరింగ్ కింగ్‌గా ఇటీవల ప్రాచుర్యం పొందిన పార్వతీపురం డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే గణేశ్వరరావుపై చర్యలకు జిల్లా కలెక్టర్ లేఖ రాయనున్నట్టు తెల్సింది. విశాఖ భూ కుంభకోణాల్లో కీలక పాత్రధారిగా ప్రభుత్వ భూములను ట్యాంపరింగ్ చేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో ఘనాపాటిగా సిట్ అధికారులు తేల్చిన ఈ అంశంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ఆరా తీసినట్టు తెలిసింది. సాక్షి దినపత్రికలో వరుసగా వచ్చిన కథనాలకు స్పందించిన ఆయన ఆ శాఖ ఏడీ ఎం.గోపాలరావును నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. గణేశ్వరరావు కార్యాలయానికి వస్తున్నారా? బయోమెట్రిక్ వేస్తున్నారా? హాజరు శాతం, ఆయనకు సెలవు ఎవరు మంజూరు చేశారు? అన్నాళ్లు మంజూరు ఎలా చేశారన్న విషయాలను ఆయన నివేదికలో పొందుపరచమన్నట్టు భోగట్టా! దీంతో ఏడీ గోపాలరావు ఓ నివేదికను తయారు చేశారు. ఫీల్డ్ బాధ్యతల కారణంగా బయోమెట్రిక్ విషయంలో ఎక్కడయినా ఆయన వేసుకునే వెసులుబాటు ఉందని నివేదికలో పొందుపరిచినట్టు తెల్సింది. అలాగే సెలవు మంజూరు విషయంలో ఆయన ఎప్పుడూ సెలవు పెట్టేవారు కాదని పేర్కొన్నట్టు సమాచారం. ఇటీవలే సిట్ అధికారుల దర్యాప్తు నేపథ్యంలోనే సెలవు పెట్టినట్టు తెలిసింది. ఈ విషయమే ఏడీ నివేదించినట్టు సమాచారం. అయితే ఏడీ ఇచ్చిన నివేదికను పరిశీలించి సర్వే శాఖ కమిషనర్‌కు జిల్లా యంత్రాంగం లేఖ రాయనుంది. ఆయనపై చర్యలు తీసుకోవాలనే కోణంలో ఓ నివేదికను లేఖ రూపంలో సర్వే శాఖ కమిషనర్‌కు పంపించనున్నట్టు ఏడీ గోపాలరావు తెలిపారు. మరో పక్క గణేశ్వరరావు విచ్చలవిడిగా తన పనులు చేసుకునేందుకు ఏడీ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడమే కారణమన్న సాక్షి కథనంతో జిల్లాలో కలకలం రేగింది. గణేశ్వరరావు లీలలపై ఎప్పుడు ఏ కథనాలు వస్తాయో? ఎవరి కొంప మునుగుతుందోనన్న ఆందోళన ఆ శాఖ సిబ్బందిలో కలుగుతున్నట్టు జోరుగా చర్చలు సాగుతున్నాయి.

కాకర్లపూడి సేవలు మరువలేనివి



సంతాప సభలో పాల్గొన్న క్షత్రియ సంఘ నాయకులు

భోగాపురం: విజయ రామగజపతి క్షత్రియ సేవా సమితి ద్వారా కాకర్లపూడి సత్యనారాయణ రాజు చేసిన సేవలు మరువలేనివి అని జిల్లా క్షత్రియ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు పెనుమత్స నర్సింహరాజు అన్నారు. ఈ నెల 11న కాకర్లపూడి సత్యనారాయణరాజు గుండెపోటుతో మరణించారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం మండలం రావాడలో నల్లపరాజు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దంతులూరి సూర్యనారాయణ రాజు తోటలో సంస్మరణ సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాల్లో ఉన్న క్షత్రియులను ఎప్పటికప్పుడు సమావేశ పరచి వారిని ఉత్తేజ పరుస్తూ వెన్నంటి ఉండేవారన్నారు. తర్వాత సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా క్షత్రియ సంఘ సెక్రెటరీ జి.రామరాజు, ఆలిండియా క్షత్రియ అసోసియేషన్ మెంబర్ ఎం.రంగరాజు, దంతులూరి సూర్యనారాయణ రాజు, పూసపాటి రామభద్రరాజు, కోశాధికారి సాగి సత్యనారాయణ రాజు, చిట్టిబాబు, కె.వి.ఎ.ఎస్.రాజు, దంతులూరి సన్యాశిరాజు, వాసుదేవ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమోన్మాదానికి ముగ్గురి బలి

- పెట్రోలు పోసి నిప్పు అంటించిన ఉన్మాది
- అక్కడికక్కడే మృతి చెందిన యువతి
- రక్షించేందుకు యత్నించిన తమ్ముడి కన్నుమూత
- అనంతరం విజయనగరంలో నిందితుడి ఆత్మహత్య
- భీమిలి మండలం టి.నగరప్పాలెంలో సంచలనం రేపిన ఘటన


రూప మృతదేహం


రైలు పట్టాలపై హరిసంతోష్ మృతదేహం

మధురవాడ / భీమునిపట్నం :

ప్రేమోన్మాదం రెండు కుటుంబాల్లో చిచ్చు రేపింది. మూడు నిండు ప్రాణాలు బలయ్యాయి. ఇంటిలోకి వెళ్లి యువతిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి గడియ పెట్టేయడంతో ఆమె అక్కడికక్కడే అగ్నికి ఆహుతయింది. రక్షించేందుకు యత్నించిన యువతి సోదరుడు తీవ్ర గాయాలపాలై కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన ప్రేమోన్మాది కూడా రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం సంచలనం రేపిన ఈ సంఘటన భీమిలి రూరల్ మండలం టి.నగరప్పాలెంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు, భీమిలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భీమిలి రూరల్ మండలం టి.నగరప్పాలేనికి చెందిన పొట్నూరి రూప (19) తగరపువలసలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం పూర్తి చేసి రెండో సంవత్సరంలోకి ప్రవేశించింది. బతుకు తెరువు కోసం తండ్రి రమణతో విజయనగరం నుంచి తగరపువలస వచ్చిన పతివాడ హరిసంతోష్ ఆరు నెలలుగా రూప వెంటపడుతున్నాడు. ప్రేమించమని వేధిస్తుండడంతో బాధితురాలు కుటుంబ సభ్యులకు విషయం చెప్పింది. దీంతో ఆ గ్రామ పెద్దలు తగరపువలస వచ్చి స్థానిక పెద్దల సమక్షంలో హరిసంతోష్‌ను హెచ్చరించి ఓ లెటర్ కూడా రాయించుకున్నారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. వేధింపులు ఆగకపోవడంతో మూడు నెలల నుంచి రూప కళాశాలకు వెళ్లడం మానేసింది. ఈ నేపథ్యంలో నేరుగా రూప ఉంటున్న టి.నగరప్పాలెం కొత్తూరులోని ఇంటికి శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హరిసంతోష్ చేరుకున్నాడు. తనను ప్రేమించమని వాదనకు దిగాడు. రూప నిరాకరించడంతో ఒక్కసారిగా ఉన్మాదిలా మారిన సంతోష్ అప్పటికే తనవెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను యువతిపై పోసి నిప్పు అంటించాడు. అనంతరం తలుపు గడియ పెట్టి పరారయ్యాడు. పరిస్థితి గమనించి రక్షించేందుకు యత్నించిన రూప సోదరుడు ఉపేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. ఇంటిలో నుంచి దట్టమైన పొగలు రావడంతో గమనించిన స్థానికులు అక్కడకు చేరుకున్నారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో రూప అగ్నికి ఆహుతైపోయింది. ఉపేంద్రను చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న భీమిలి సీఐ బాలసూర్యారావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

అనుకోని దుర్ఘటన జరగడంతో టి.నగరప్పాలెంలో విషాదం నెలకొంది. రూపకు ఐదేళ్ల వయసప్పుడు తల్లి వదిలేసి వెళ్లిపోవడంతో ఆమె తండ్రి పొట్నూరు సూరిబాబు రెండో వివాహం చేసుకున్నాడు. రూప, ఉపేంద్ర మొదటి భార్యకు కలిగిన సంతానం. తండ్రి రెండో వివాహం చేసుకుని పాతూరులో ఉండడంతో రూప, ఉపేంద్ర నాన్నమ్మ అప్పచ్చమ్మ, తాత ఎల్లయ్య, చిన్నాన్న రవి, పిన్ని నీరజల సంరక్షణలో ఉంటున్నారు. ఇంతలో ఇలా జరగడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఆస్పత్రిలో ఉపేంద్ర మృతి

అక్క మంటల్లో చిక్కుకోవడంతో తాను ఏమైపోయినా ఫర్వాలేదని ప్రాణాలకు తెగించి రూపను కాపాడే క్రమంలో తీవ్ర గాయాలపాలైన ఉపేంద్ర (14) కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. అంతకుమునుపే ఆస్పత్రికి వచ్చిన న్యాయమూర్తి హరినారాయణ ఆ బాలుడి నుంచి వాగ్మూలం తీసుకున్నారు.


రూప (ఫైల్)

నిందితుడి ఆత్మహత్య

విజయనగరం టౌన్ : ప్రేమించలేదనే అక్కసుతో యువతిపై పెట్రోల్ పోసి తగులబెట్టి చంపేసిన నిందితుడు హరిసంతోష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విజయనగరం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బతుకుదెరువు కోసం విజయనగరం నుంచి తగరపువలస వెళ్లి అక్కడ బొంతలు కుట్టే పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటరమణ, గోపమ్మలకు ఇద్దరు ఆడపిల్లల తర్వాత హరి సంతోష్ (22) పుట్టాడు. డిగ్రీ ఫస్ట్ ఇయర్ వరకూ చదువుకున్న సంతోష్ తర్వాత చదువు ఆపేసి, తండ్రికి సహాయం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో భీమిలి మండలం టి.నగరప్పాలెంలో రూప అనే విద్యార్థినిని ప్రేమ పేరుతో వేధిస్తూ శనివారం నిప్పు అంటించి హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి భయంతో బైక్ తీసుకుని పారిపోయాడు. విజయనగరం బీసీ కాలనీ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంతోష్ బంధువులందరూ బీసీ కాలనీలో నివాసముంటున్నారు. రైల్వే జీఆర్‌పీ ఎస్‌ఐ చెల్లూరు శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతానికి మహిళ మృతి

బాడంగి (బొబ్బిలి): విద్యుదాఘాతానికి ఓ మహిళ మృతి చెందిన ఘటన వీరసాగరంలో శనివారం చోటు చేసుకొంది. దీనికి సంబంధించి గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వీరసాగరం గ్రామానికి చెందిన కొల్లి అప్పలనర్సమ్మ(45) తన ఇంటి వద్దనే విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడింది. అప్పలనర్సమ్మ ఎప్పటిలాగే శనివారం ఉదయం తన భర్త సూర్యానారాయణతో కలసి ఎరువును తీసుకొని వరి పొలంలోకి వెళ్లింది. పొలంలో తన భర్త ఎరువు చల్లడం పూర్తి కాగా తిరిగి మధ్యాహ్నం గ్రామానికి చేరుకొన్నారు. ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి తమ ఇంటి కిటికీకి కట్టి ఉన్న వైరుపై తడి గోనెను ఆరవేసేందుకు ప్రయత్నించగా ఇంతలో వైరు నుంచి కరెంటు పాస్ కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. అప్పలనర్సమ్మకు భర్త సూర్యనారాయణతో పాటు సైనికోద్యోగం చేస్తున్న ఈశ్వరరావు అనే కుమారుడు, ఇంటర్ చదువుతున్న లక్ష్మి అనే కుమార్తె ఉన్నారు. భర్త సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ డి.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

గుట్కాలు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న గుట్కాలు, ఖైనీలు

బొబ్బిలి రూరల్: పట్టణంలో ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న రూ.ఐదు వేల విలువైన గుట్కాలు, ఖైనీలను శనివారం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వై.రవి తెలిపారు. బలిజిపేట మండలం పెదపెంకికి చెందిన రేపాక మణికంఠ వీటిని తరలిస్తుండగా వాహనాలు తనిఖీ చేసి పట్టుకున్నామని చెప్పారు. సరుకు స్వాధీనం చేసుకుని మణికంఠపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఆయన తెలిపారు. ఖైనీలు, గుట్కాలు ఎవరు తరలించినా, నిల్వ ఉంచినా, అమ్మినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత


పోలీసులకు పట్టుబడ్డ ట్రాక్టర్

జామి(ఎస్.కోట):

మండలంలో విజినిగిరి గ్రామం సమీపంలో గోస్తని నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్‌తో తరలిస్తుండగా జామి ఎస్.ఐ ఎస్.రాజు పట్టుకున్నారు. ఇసుక తరలిస్తున్న సమాచారంతో ఎస్‌ఐ ఆధ్వర్యంలో ట్రాక్టర్‌ను పట్టుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. దానిపై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వివాహితపై హత్యా ప్రయత్నం!

అదనపు కట్నం కోసం కట్టుకున్న భర్తే తన తల్లిదండ్రులతో భార్యను కడతేర్చాలని యత్నించాడు. పెళ్లైన ఏడాదికే మోజు తీరిపోయిందో...ఏమో వరకట్నం కోసం వేధించడం ప్రారంభించాడు. మానసికంగా హింసించడం, శారీరకంగా కొట్టడం వంటి చేష్టలు ఏడాదిగా చేస్తూనే ఉన్నారు. చివరకు శ్రుతిమించి శనివారం భార్యను చంపేందుకు యత్నించారు. ఆడపడుచు కూడా తన వంతు సాయం చేసింది. ఈ ప్రయత్నంలో అపస్మారక స్థితికి చేరుకున్న ఆ వివాహిత ఏరియా ఆసుపత్రిలో కోలుకుంటోంది. గరుగుబిల్లి మండలం తులసిరామివలస గ్రామంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల్లోకి వెళ్తే...


ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గౌరీశ్వరి

పార్వతీపురం టౌన్: పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన యాండ్రాపు భాస్కరరావు, లక్ష్మి దంపతుల కుమార్తె గౌరీశ్వరీకి గరుగుబిల్లి మండలం తులసిరామినాయుడువలస గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి చింత గౌరినాయుడుతో 2015లో వివాహమైంది. పెళ్లి సమయంలో రూ.10లక్షల కట్నం, పది తులాల బంగారు ఆభరణాలు, రెండెకరాల పొలం కట్నకానుకలుగా ఇచ్చారు. ఇది చాల్లేదని పెళ్లైన కొద్ది నెలలకే అదనపు కట్నం కోసం అత్తింటి వారి వేధింపులు ప్రారంభమయ్యాయని బాధితురాలు గౌరీశ్వరి తెలిపింది. ఉద్యోగ రీత్యా జమ్ము రాష్ట్రం తీసుకువెళ్లి అక్కడ ఏడు నెలల గర్భిణిగా ఉన్నప్పుడు కూడా తన్నాడని, ప్రసవం అయిన తరువాత మూడు రోజుల బాలింతగా ఉన్నప్పుడు కూడా తన భర్త కొట్టాడని పేర్కొంది. బాబు పుట్టాక బారసాల చేసేందుకు కూడా కన్నవారింటికి పంపలేదని తెలిపింది. రెండో కాన్పుగా పాప పుట్టిందని, ఈ నెల 12న జమ్ము నుంచి తులసిరామినాయుడువలస వచ్చామని పేర్కొంది. శనివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో తన భర్త గౌరినాయుడు వచ్చి శరీరంపై చిక్కి లేపాడని ఎందుకలా చేశావని ప్రశ్నిస్తే బారసాల చేయాలి వేగంగా బయలుదేరు అని చెప్పాడని, తరువాత తన భర్తతో పాటు అత్త గౌరమ్మ, మామ సింహాచలం, ఆడపడచు అనూరాధ కలసి తనపై దాడి చేసి గొంతునులిమి చంపే ప్రయత్నం చేశారని బోరుమంది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన తనను విడిచి ఎవరి గదుల్లోకి వారు వెళ్లిపోయారని తెలిపింది. కొద్దిసేపటి తరువాత మెలకువ వచ్చి తన తల్లికి ఫోన్ చేసి విషయం చెప్పి పడిపోయానని తల్లిదండ్రులు వచ్చి తనను ఆటోలో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు చెప్పింది. అప్పటికే అత్తింటివారి వేధింపులు తట్టుకోలేని గౌరీశ్వరి ఏదో గుర్తు తెలియని ద్రావణాన్ని తాగింది. ఏరియా ఆసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గౌరీశ్వరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.

రక్షణ కావాలి...

తనకు, బిడ్డలకు అత్తింటి వారి నుంచి రక్షణ కావాలని బాధితురాలు గౌరీశ్వరి కోరింది. పెళ్లైన నాటి నుంచి వేధింపులు భరిస్తూ వచ్చానని ఇప్పుడు ప్రాణభయం నెలకొందని గొల్లుమంది. తనకు రక్షణ కల్పించాలని కోరింది.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

దూర ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల టైమింగ్స్

విజయనగరం అర్బన్: స్థానిక ఆర్టీసీ బస్‌కాంప్లెక్స్ నుంచి దూరప్రాంతాలకు వెళ్లే పలు సర్వీసుల తాజా టైమింగ్స్‌ను నార్త్‌ఈస్ట్ కోస్టు ఆధికారులు ప్రకటించారు. ప్రయాణికుల సౌకర్యార్థం టైమింగ్స్‌ను సవరించి విడుదల చేశామని అధికారులు పేర్కొన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రిజర్వేషన్‌ను చేసుకునే విధంగా ఆన్‌లైన్ సేవలను విస్తరించామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 08922–225333 ఫోన్‌కు సంప్రదించాల ని సూచించారు. విజయనగరం పట్టణం మీదుగా నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సు సర్వీసుల టైమింగ్స్ ఇలా ఉన్నాయి.

- **హైదరాబాద్:** మధ్యాహ్నం 3.15 గంటలకు
- **విజయవాడ:** ఉదయం 6.15, 6.45, 7.15, 8.30, 9.30, 10.30 గంటలకు, మధ్యాహ్నం 12.15, 12.30, 01.15 గంటలకు, 04.30, 05.15, రాత్రి 08.15, 10.30 గంటలకు అర్ధరాత్రి 12.15 గంటలకు,
- **భద్రాచలం:** ఉదయం 05.30 గంటలకు.
- **రాజమండ్రి:** ఉదయం 06.00 గంటలకు, 07.00 గంటలకు, మధ్యాహ్నం 12.15 గంటలకు, మధ్యాహ్నం 02.00 గంటలకు, రాత్రి 07.30 గంటలకు.
- **కాకినాడ:** ఉదయం 08.15 గంటలకు, 08.45 గంటలకు, 09.30 గంటలకు, 10.45 గంటలకు, మధ్యాహ్నం 02.30 గంటలకు, రాత్రి 09.45 గంటలకు.
- **రావులపాలెం:** ఉదయం 09.30 గంటలకు.
- **రామచంద్రాపురం:** ఉదయం 05.00, మధ్యాహ్నం 1.00 గంటలకు.
- **నవరంగపూర్:** ఉదయం 5.00 గంటలకు, 6.00 గంటలకు, 10.15 గంటలకు.
- **జగదల్‌పూర్:** ఉదయం 7.30 గంటలకు, మధ్యాహ్నం 12.00 గంటలకు.
- **జైపూర్:** ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.00 గంటకు, 02.30,గంటలకు, సాయంత్రం 6.00 గంటలకు.
- **దమన్‌జోడి:** ఉదయం 9.15 గంటలకు, మధ్యాహ్నం 3.15 గంటలకు.

విశాఖ విమానాశ్రయం నుంచి విమానవేళలు...

విమానం		రాక	బయలుదేరువేళ	వారం
ఎయిర్ ఆసియా	బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు	07.40	08.05	రోజూ
ఇండిగో	ఢిల్లీ–విశాఖ–హైదరాబాదు/ముంబయ్	07.50	08.20	రోజూ
ఎయిర్ ఇండియా	దుబాయ్/హైదరాబాదు–విశాఖ–ఢిల్లీ	08.00	08.50	రోజూ
ఎయిర్‌కోస్తా	చెన్నై/హైదరాబాదు–విశాఖ–బెంగుళూరు/జైపూర్	08.20	08.40	రోజూ
ఇండిగో	చెన్నై–విశాఖ–భువనేశ్వర్/కోల్‌కతా	08.25	08.55	రోజూ
స్పైస్‌జెట్	ముంబయ్/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు	08.25	08.50	రోజూ
ఎయిర్‌ఇండియా	ఢిల్లీ–విశాఖ–పోర్టుబ్లెయిర్	09.15	09.55	ఆది,బుధ
ఎయిర్‌కోస్తా	బెంగుళూరు–విశాఖ–హైదరాబాదు/చెన్నై	12.35	13.00	రోజూ
ఇండిగో	ముంబయ్/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు/ముంబయ్	12.30	13.05	రోజూ
ఇండిగో	బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు	12.50	13.20	సోమ,మంగళ, గురు,శని
ఎయిర్‌కోస్తా	తిరుపతి–విశాఖ–తిరుపతి	4.00	14.20	రోజూ
ఎయిర్‌ఇండియా	ముంబయ్/రాయ్‌పూర్–విశాఖ–ముంబయ్	14.00	14.40	రోజూ
ఇండిగో	కోల్‌కతా/భువనేశ్వర్–విశాఖ–చెన్నై	14.20	14.45	రోజూ
స్పైస్‌జెట్	చెన్నై/బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు/కొచిన్	15.50	16.20	ఆది,మంగళ, బుధ,గురు,శుక్ర,శని
ఇండిగో	భువనేశ్వర్–విశాఖ–భువనేశ్వర్	14.45	15.15	ఆది, బుధ, శుక్ర
ఎయిర్‌ఇండియా	పోర్టుబ్లెయిర్–విశాఖ–ఢిల్లీ	15.05	15.50	ఆది, బుధ
ఇండిగో	ఢిల్లీ/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు/ఢిల్లీ	16.20	16.50	రోజూ
ఎయిర్‌ఇండియా	ఢిల్లీ–విశాఖ–హైదరాబాదు/దుబాయ్	17.10	18.10	రోజూ
ఇండిగో	హైదరాబాదు–విశాఖ–ఢిల్లీ	18.00	18.30	రోజూ

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

- నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
32.5 °	25.5 °

నేడు : ఉదయం మంచుకురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం అనుకూలంగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం 31డి. కనిష్టం: 25డి.

రేపు : తేలికపాటి గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం ఒత్తిడిగా, మధ్యాహ్నం ఉక్కపోతగా ఉండవచ్చు. గరిష్టం 31 డి. కనిష్టం: 25డి.

మంగళవారం: ఒకటి, రెండు విడతల వానపడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం హాయిగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం: 30డి. కనిష్టం:24డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	9441936550
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 87	రూ. 144	రూ. 154

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	362–00
విజయనగరం	366–00
శ్రీకాకుళం	366–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	29,990
బంగారం (22సి. 10గ్రా)	27,590
వెండి కిలో	40,500

మీ కోసం

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల ధర్నా రేపు

విజయనగరం పూల్‌బాగ్:

అశాస్త్రీయమైన వేతనాల పెంపును నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించనున్నట్లు సర్వశిక్షాభియాన్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు బి. కాంతారావు, గౌరవాధ్యక్షుడు జి. అప్పలసూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్ట్ బడ్జెట్ అప్రూవల్ ఆమోదించిన జీతాలు పెరుగుతాయని ఆశతో ఎదురుచూస్తున్న ఉద్యోగులు ప్రభుత్వం పెంచిన తక్కువ వేతనాలు చూసి నిరాశ చెందారన్నారు. పెరిగిన ధరలు, నిత్యావసర ఖర్చులు, ప్రయాణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే పెంచిన వేతనాలు ఎటూ చాలవని తెలిపారు. గతంలో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించిన వేతనాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు.
రూ.50 గదులు	–	ఖాళీ లేవు.
రూ.100 గదులు	–	ఖాళీ లేవు.
రూ.500 గదులు	–	ఖాళీ లేవు.

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు.

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యూసిల్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

సమస్యల వలయంలో కేఎల్ పురం

- మున్సిపాలిటీలో విలీనమైనా అభివృద్ధికి నోచుకోని వైనం
- కానరాని రోడ్లు.. వెలగని వీధి దీపాలు
- క్షీణిస్తున్న పారిశుద్ధ్యం.. ప్రబలుతున్న అంటురోగాలు
- పట్టించుకోని పాలకులు.. ఇబ్బందిపడుతున్న ప్రజలు



అభివృద్ధికి నోచుకోని భవానీనగర్ రోడ్డు

విజయనగరం గంటస్తంభం:

పట్టణంలో అదో పేరు గాంచిన ప్రాంతం. జాతీయ రహరికి ఆనుకుని, అత్యధిక తం మంది అఫీషియల్స్ ఉన్న ఏరియా. కానీ అక్కడ అన్నీ సమస్యలే. పదేళ్ల కిందట పురపాలక సంఘంలో విలీనమైనా నేటికీ వారి సమస్యలకు పరిష్కారం లభించలేదు. పైగా పంచాయతీగా ఉన్నప్పటికి కంటే సమస్యలు పెరగడం చెప్పుకోదగ్గ విషయం విషయం. దీంతో అక్కడ ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.

కేఎల్ పురం స్వరూపం..

పట్టణంలో 28, 34 వార్డుల్లో కేఎల్ పురం విస్తరించి ఉంది. రెవెన్యూ కాలనీ, లక్ష్మీగణపతినగర్, భవానీ కాలనీ, రామయ్యమ్మకాలనీ, సూర్యానగర్, బీసీ కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలు, రాజుల కాలనీ, యాతపేట, బ్రహ్మణవీధి ఇందులో ఉన్నాయి.

కాలనీకో సమస్య

కేఎల్ పురంలో అనేక సమస్యలు తిష్ట వేయగా, ప్రతి వీధినీ ఓ సమస్య వేధిస్తోంది. .

కొంది. పురపాలక సంఘంగా మారి పదేళ్లయినా ఇంతవరకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయకపోవడం విశేషం.

- సీసీ రోడ్ల నిర్మాణానికి కాలువులు తవ్వినా ఇంతవరకు పూర్తి కాలేదు. దీంతో కొత్త సమస్యను స్థానికులు ఎదుర్కొంటున్నారు. శివారు కాలనీల్లో కాలువులే సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

- కేఎల్ పురంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. మొత్తం అన్ని వీధుల్లో తాగునీటికి కుళాయి కనెక్షన్లు లేవు. దీంతో రెండు, మూడురోజులకోసారి ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తే మహిళలు తోపులాడుకుని మరీ పట్టుకోవాల్సిన దుస్థితి నెల

- పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎక్కడకక్కడ చెత్త పొగపడి ఉంటుంది. కాలువల్లో మురుగు పేరుకుపోవడంతో దోమలు వృద్ధి చెంది అంటురోగాలు ప్రబలుతున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలతో పాటు మిగతా వీధుల్లో సైతం పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి.
- రెవెన్యూ, సూర్యానగర్‌లో విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
- లక్ష్మీగణపతినగర్‌లో అన్నీ మట్టిరోడ్లే కావడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడతున్నారు.
- ఎస్సీ, ఎస్టీ కాలనీలు 1994లో ఏర్పడినా విద్యుత్ దీపాలు, రహదారులు నేటికీ లేవు. కౌన్సిలర్‌కు, ఎమ్మెల్యేకు పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు.

పట్టించు కోని పాలకులు



కేఎల్‌పురంలో సమస్యలు రాజ్యమేలుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. సమస్యలు విన్నవించినా ఫలితం లేకపోయింది.

– తాళ్లపూడి గణేష్, స్థానికుడు

అస్యవస్తంగా రోడ్లు



కేఎల్ పురంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. భవానీనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. ఇప్పటికైనా పాలకులు స్పందించాలి.

– మైలపల్లి కేశవరావు, భవానీ నగర్



పేరుకుపోయిన మురుగు

తూర్పుకాపుల ఔన్నత్యాన్ని పెంచిన వ్యక్తి కేపీ నాయుడు



పైడితల్లినాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తూర్పుకాపు సామాజిక వేదిక ప్రతినిధులు

విజయనగరం మున్సిపాలిటీ: పార్లమెంట్ మాజీ సభ్యుడు, దివంగత కొండపల్లి పైడితల్లినాయుడు తూర్పుకాపు సామాజికవర్గ ఔన్నత్యాన్ని పెంచారని సామాజిక వేదిక జిల్లా అధ్యక్షుడు గొర్లె వెంకటరమణ కొనియాడారు. శనివారం స్థానిక వేదిక కార్యాలయంలో కొండపల్లి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గొర్లె మాట్లాడుతూ, సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వయంశక్తితో రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగిన పైడితల్లినాయుడు సామాజిక వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వేదిక ఉపాధ్యక్షులు మజ్జి అప్పారావు, బి.రామకృష్ణారావు, పి.రామారావు, అంబళ్ల అప్పలనాయుడు, ఎం.నాగభూషణం, రొంగలి రామారావు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నారాయణరావు



కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

విజయనగరం పూల్ భాగ్: మొక్కలను నాటడమే కాదు.. వాటిని సంరక్షించాలని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నారాయణరావు పిలుపునిచ్చారు. వేణుగోపాలపురం లోని ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ కాలేజీలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థీ తమ పుట్టిన రోజు ఒక మొక్క నాటాలని కోరారు. ఎవరికైనా మొక్కలు కావాల్సి వస్తే తమ శాఖను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన పోటీలు నిర్వహించాలి

విజయనగరం టౌన్: కళలకు కాణాచిగా పేరుగాంచిన విజయనగరంలో కళాకారులకు కొదువ లేదని, కానీ నేటితరానికి విలువలతో కూడిన నాటక పోటీలను నిర్వహించాలని ప్రముఖ సాహితీవేత్త నాలుగెస్సుల రాజు అన్నారు. శనివారం స్థానిక కణపాక అంబేడ్కర్ భవనంలో రాంబార్కి అప్పలనాయుడు స్మారక బాలల నాటక పరిషత్ ఆధ్వర్యంలో ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు అధిక సంఖ్యలో నాటక ప్రదర్శనలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్.ప్రకాశరావు, డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, శంకరరావు , కొండ్రు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాగునీటి చోరీపై చర్యలు తీసుకోండి..

- మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కనకమహాలక్ష్మి

విజయనగరం మున్సిపాలిటీ: మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి కుళాయి పైప్‌లైన్లకు మోటార్లు పెట్టి నీటిని చోరీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కె.కనకమహాలక్ష్మి ఆదేశించారు. పట్టణంలోని 33వ వార్డు పరిసరాల్లో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా బొత్సపేట, సాయినగర్ ప్రాంతాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ, తమ ప్రాంతాలకు మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేస్తున్న మంచినీరు దక్కకుండా పోతోందన్నారు. ఎగువ ప్రాంతంలో ఉన్న వారు మోటార్లు పెట్టి తాగునీటిని తోడేయడంతో తమకు తాగేందుకు నీరు రాకుండా పోతుందని వాపోయారు. దీనిపై స్పందించిన కమిషనర్ తాగునీటి చోరీకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఫిట్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా వార్డు పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపర్చాలని సూచించారు. కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తాగునీటి చోరీపై కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న స్థానికులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

ANM కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి
MPHW (F) కోర్సు చేయదలంచిన వారికి మంచి అవకాశం.
అర్హత : ఇంటర్ పాస్ (Any Group)
సంప్ర : శ్రీ సత్యసాయి MPHW (F) ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్
C/o డా॥ A.శ్రీరామమూర్తి గారి హాస్పిటల్, Near RTC కాంప్లెక్స్, విజయనగరం.
Cell: 8328098775, 9618336790
X- Ray టెక్నీషియన్ కావలెను

Education

SPOKEN ENGLISH


■GITA లో చేరితే ఇంగ్లీష్ మాట్లాడటం వస్తుందా? వస్తుంది రాకపోతే మనీవాపస్. సోమవారం బ్యాచ్ ప్రారంభం. గీతా స్పోకెన్ ఇంగ్లీష్ ఇనిస్టిట్యూట్, విజయనగరం. 7799363322 [S- 615922]

HOTEL MANAGEMENT COURSE

■ మీరు 10th/ఇంటర్ పాస్ అయ్యారా! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, VSP. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]

Real Estate

FLAT FOR SALE



■2BHK & 3BHK పూజగది, 900, 1100Sft North ఫేసింగ్, నరసింహ నగర్, తోటపాలెం, విజయనగరంలో ఫ్లాటు అమ్మకమునకు కలవు. 8341740897 [S- 604697]

■VZM RTC కాంప్లెక్స్‌కు 9.3 KMలో ఇళ్ళస్థలములు మరియు 2 BKH FLATS అమ్మకమునకు కలవు. 97038 59961 [S- 608509]

PLOTS FOR SALE



■బృందావన్ వ్యాలి PHASE -1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C: 9985656368, 8500120861 [S- 615878]

■ విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీనందు ఇండివిడ్యువల్ & డ్యూప్లెక్స్ ఇల్లు అమ్మకముకలదు. 2 BHK Starts from 18.99 Lakhs 90, 167, 200 ఖాళీస్థలం కలవు. 9704106467, 9542653111 [S- 604699]

■విజయనగరం డెంకాడ గ్రామంలో మా రాబోవు 100 ఎకరాల ఉడా వెంచరులో స్థలం కొనుక్కోనున్న కస్టమర్ దేవుళ్ళకు మరియు పెట్టుబడిదారులకు సువర్ణావకాశం. వెంటనే మీ స్థలం కోసం బుకింగ్ కన్ఫర్మేషన్ ఇవ్వండి. మీరు ఏమీ చెల్లించనవసరం లేదు. ఫోన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఈ నెలాఖరులో వెంచర్ ఓపెన్ అయిన వెంటనే మొత్తం చెల్లించి స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఫోన్ : 93460 55524 [V- 902]

HOUSE/ PLOT FOR SALE

*3B/R డూప్లెక్స్ ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకం.
*250 గజాలు North - West Corner Plot ధరణి లేఅవుట్ (ఉడా)లో అమ్మకంనకు కలదు. (Plot No:91) మరియు 154, 172, 115 చ॥గ॥లలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. పెందుర్తి నుంచి 4K.M. దూరంలో దేశపాత్రునిపాలెం, కొత్తవలస మండలం.
98661 77526, 91543 43543

■ విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు అమ్మబడును, కొనబడును. వీటిపై 5 లక్షల నుండి 10 లక్షల వరకు లోన్ సౌకర్యం కలదు. సంప్ర॥ 7036718229 [S - 615964]

■ విజయనగరం పూల్‌బాగ్ కాలనీలో మెయిన్ రోడ్డుకి అత్యంత సమీపంలో 350 చ॥గ॥ ఉడా ప్లాట్లు అమ్మకంనకు కలదు. సంప్రదించండి. 73866 99107 [V- 905]

■ మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 445498 [V- 596931]

BUILDING FOR RENT/LEASE

■ శ్రీకాకుళం చిన్నబరాటం రోడ్డులో కళానికేతన్ ప్రక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/షోరూం/షాపులకు అనువైనది. అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సెల్: 9642518569, 8328088043 [S - 615825]

R/E WATNED

■WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

Services

BUSINESS OFFER

■https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ః తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-167]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియ ల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

NP AV
PC, Laptop Tablet, Mobile
सुरक्षा
Ransomware Protection
www.npav.net
92.72.70.70.50
98.22.88.25.66

ASTROLOGY

■శ్రీగాయిత్రిదేవి జ్యోతిషాలయం. S.V.శాస్త్రిగారు మీ హస్తసాముద్రికము, మీఫోటో,జాతకం చూసిన వెంటనే జ్యోతిష్యం చెప్పబడును. విజయనగరం. TTDకళ్యాణమండపంప్రక్కన 9701778711 [S-615949]

GOLD LOANS



■లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1457]

యాత్రలు

■2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారదం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీ లంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

Wanted

■ప్రముఖ హోటల్స్‌లో పనిచేయుటకు Banquet Waiters, House keeping, Kitchen stewards కావలెను. జీతం: 9000/- సంప్ర॥ 9985379616 [S- 615956]

■Airtelఆఫీస్‌నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు డిగ్రీ/ఇంటర్ P/F అమ్మాయిలు కావలెను. సం॥ M.R.గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా,VZM శేఖర్: 70953 60313, 70930 12717 [S- 604698]

■Govt(R) గల IGC సంస్థలో మీ సొంత మండలాలవారీగా వర్క్‌చేయుటకు 50 మంది స్త్రీ/పులు కావలెను. జీ:6000 అనంతరం 15000+ Q:10th టుడిగ్రీ P/F. C:9573688012 [S- 615945]

■WANTED Required Immediately G.M. 10,000/-, DGM / AGM 8,000/- (Tele Callers 5,000/- only Female). Cont: 7799334841 [S- 615930]

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా
HOME/MORTGAGE/BUSINESS/PL LOANS
(మీ ఆస్తిపై) అతి తక్కువ వడ్డీకి
5 రోజులలో లోను ఇవ్వబడును
IBL HOME LOANS
✆ 9966622394

■10th P/F Vizag Star Hotels నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. జీ: 6000/- రూ మరియు ఉచిత వసతి, భోజనం. Biodata తో సంప్రదించండి. లక్ష్య ప్లేస్‌మెంట్స్, VZM. 9676604005 [S- 608510]

■7th, 10th, ఇంటర్, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 90636 41171. [R-840341]

■జాబ్ మేళా: గుర్తింపు పొందినYMMC కం.లో శ్రీకాకుళం,విజయనగరంలో జాబ్‌చేయుటకు స్త్రీ/పు కావలెను.అ:10th -డిగ్రీP/F జీ:శిక్షణలో 5500 +రూంఫ్రీ తర్వాత15,000+బైక్. 9000700524. [T-863164]

■వైజాగ్, అనకాపల్లిలో ప్రారంభించిన మా ఆఫీలో జాబ్ చేయుటకు (స్త్రీ/పు)కావలెను. Age : 18 to 35, Qlf.: 7th to డిగ్రీ + ITI (P/F) 63 మంది స్టాప్ కావలెను. ఫ్రీరూం కలదు. 94930 23225, 99857 37011 [V- 5602]

■బెడ్‌సైడ్ అటెండర్స్/ఆయాలు-జీ : 6 వేలు, కుక్స్-భార్యభర్తలు/ఇద్దరు ఆడవాళ్ళుగాని జీ : 5 వేలు, నర్సు-1 జీ : 8 వేలు. అందరికీ ఫుడ్, అకామిడేషన్, M.V.P. కాలనీ ఓల్డేజ్ హోమ్ ఫోన్ : 92463 73968/70135 17158 [V- 593896]

■మహబూబ్‌నగర్ జిల్లాలో క్వారీ వద్ద రాళ్ళు కొట్టే పనికి మగవారు 40 మంది & రాళ్ళ తట్టలు మోయుటకు స్త్రీలు 20 మంది కావలెను. మేస్త్రీలు, పనికి మనుషులను పంపించేవారు సంప్రదించగలరు. వైజాగ్. 81216 15914 [V- 596935]

■Wanted Christian Home Parents for a Boy's Home at Arilova, Vizag. Parents to take care of 7-10 boys. Attractive salary, free accommodation, food etc. Qualification : Inter above. Age 30-45 yrs. Send Resume : ashreyacharity@gmail.com. contact : 98497 71355, 98498 29107, 91773 54543. [V- 596812]

■ వైజాగ్ సిటీలో గల మా ఆఫీస్‌లో పర్మినెంటుగా వర్క్ చేయుటకు యువకులు కావలెను. Qlf: 10th, ఇంటర్, డిగ్రీ. Age: 30 సం॥లోపు. సాలరి + బస్‌పాస్ + ఫ్రీ రూం కలదు. ✆ 70935 59029 [V- 5601]

■రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నంలో) ముసలి వారికి సేవ చేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥. భోజనం, వసతి, మంచి జీతం. ✆ 99514 81122, 99514 91122 [V- 596902]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ Hyd. లో 5స్టార్ హోటల్‌లో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకిక్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కా॥. వ: 18-30, రూం+ మీల్స్ ఫ్రీ. జీ: 12-14,500 సాత్విక (ఎ) ప్రైజెస్ రెజిమెంటల్ బజార్, Sec. 9705534255. [H-691551]


■ HYD లోని ప్రముఖ లి॥కం॥కై హెల్పర్స్, ప్యాకర్స్ ఆపరేటర్స్ అర్జంటుగా కా॥ జీ: 13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ సంయుక్త ఎంటర్‌ప్రైజెస్. 42-190/1 జగద్గిరిగుట్ట HYD. Ph: 8464060664 [HA-9238]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

■ఆంధ్రా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, L&G వారి ఇండియా ఫస్టు నందు జోనల్ మార్కెటింగ్ అసోసియేట్‌గా M/F కావలెను. MDRT/ FMCG & ఆడిటర్స్ & అనుభవం, ప్రాధాన్యత. 83676 36367 [V- 3876]



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ఫొటోగ్రఫీ సృజనాత్మక కళ

● ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర



సత్కారం పొందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లతో నిర్వాహకులు

విజయనగరం మున్సిపాలిటీ: ఫొటోగ్రఫీ సజీవ కళ అని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అల్లు నరేంద్ర అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలియన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -105 ఆధ్వర్యంలో తోటపాలెం గాయత్రీ విద్యాసంస్థల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిస్‌లో బ్లాక్ అండ్ వైట్ కెమేరా తొలి రోజుల్లో అందుబాటులోకి వచ్చిందన్నారు. క్లబ్ వైస్ గవర్నర్ గురుప్రసాద్ మాట్లాడుతూ, ఫొటో (కాంతి), గ్రఫీ (గీయడం) అనే గ్రీకు పదాల కలయికే ఫొటోగ్రఫీ అని వివరించారు. 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫొటోగ్రఫీ ప్రాసెస్‌పై పేటెంట్‌ను సొంతం చేసుకుందని, అందుకే ఆ రోజున ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్స వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లాలా దీనదయాళ్ మన దేశానికి ఫొటోగ్రఫీని పరిచయం చేశారన్నారు. అనంతరం సుదీర్ఘకాలంగా విజయనగరం జిల్లాలో సేవలందిస్తున్న ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగునాడు డవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షురాలు కె.విమలారాణి, గాయత్రీ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్‌వీ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం అందించే బాధ్యత ఏఈఓలదే..



వ్యవసాయ పంటలపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త, తదితరులు

కురుపాం: సాగుకు సంబంధించి రైతులకు ఎప్పటికప్పుడు విలువైన సమాచారం అందించే బాధ్యత వ్యవసాయశాఖకు చెందిన వ్యవసాయ విస్తరణాధికారులదేనని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ. మనోజ్ తెలిపారు. రస్తాకుంటుబాయిలోని కృషి విజ్ఞానకేంద్రంలో మూడు మండలాలకు చెందిన 30 మంది విస్తరణాధికారులకు వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ శంకరరావు, వ్యవసాయాధికారులు సూర్యప్రకాష్, ఎం.శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మద్యంపై మహిళల యుద్ధం

● దుకాణాన్ని ఎత్తేయాల్సిందే...


ఆందోళనకు దిగిన మహిళలను అడ్డుకుంటున్న పోలీసులు

మద్యం దుకాణం ఏర్పాటుపై మహిళలు మండిపడ్డారు. దుకాణాన్ని మూసేయాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులకు, మహిళలకు తీవ్ర వాగ్యుద్ధం చోటు చేసుకొంది. చివరకు పోలీసులను మహిళలు ప్రతిఘటించడంతో మద్యం విక్రయాలను నిలిపివేశారు.

సాలూరు: పట్టణంలోని బంగారమ్మపేట మార్గంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున శనివారం ఆందోళనకు దిగారు. దుకాణం వద్దకు బంగారమ్మపేట, శ్రీనివాసనగర్‌తో పాటు కూర్మరాజుపేట గ్రామానికి చెందిన మహిళలు చేరుకుని మద్యం అమ్మకాలు నిలిపి వేయడమే కాకుండా, షాపును ఇక్కడి నుంచి ఎత్తేయాలని డిమాండ్ చేశారు. దీంతో సాలూరు, పాచిపెంట, రామభద్రపురం మండలాల ఎస్ఐలు మద్యం షాపు వద్దకు చేరుకుని ఆందోళనకారులను కట్టడి చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, మహిళలకు మధ్య వాగ్యుద్ధం జరిగింది. దుకాణంలోకి వెళ్లేందుకు యత్నించిన మహిళలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా పెద్ద సంఖ్యలో మహిళలు రావడంతో మద్యం విక్రయాలను నిలిపివేశారు. దీంతో మహిళలు మద్యం దుకాణం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

పది రోజుల్లో తరలించాల్సిందే...

ఇక్కడ మద్యం దుకాణం వల్ల మందుబాబుల సందడి ఎక్కువైందని సాలూరు–బంగారమ్మపేట మార్గంలో మహిళలు రాకపోకలు సాగించడం కష్టంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సమీపంలోని జూనియర్ కళాశాలకు విద్యార్థినులు వెళ్లివచ్చేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మద్యం మత్తులో ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది రోజుల్లో మద్యం దుకాణాన్ని తరలించాలని, లేకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కళాశాలకు వెళ్లాలంటే...

నా కుమార్తె గతంలో కళాశాలకు ఈ మార్గంలో వెళ్లాలంటే ఏ భయం ఉండేది కాదు. ఒంటరిగానే కూర్మరాజుపేట గ్రామం నుంచి వెళ్లివచ్చేది. ప్రస్తుతం మద్యం దుకాణం కారణంగా కళాశాలకు వెళ్లేందుకు భయపడుతోంది. రోజూ ఎవరో ఒకరం తీసుకువెళ్లి, తీసుకురావాల్సి వస్తోంది. *–బండారు ఈశ్వరమ్మ*, కూర్మరాజుపేట

ఆలయంలోకి వచ్చి తాగుతున్నారు

మద్యం షాపు ఎదురుగా వున్న ఉమారామ లింగేశ్వర స్వామివారి ఆలయం లోపలికి వచ్చి మరీ మద్యం తాగుతున్నారు. వారిని కట్టడి చేయడం చాలా కష్టంగా వుంది. ఆలయం ఎదురుగా మద్యం షాపును ఏర్పాటుకు అనుమతివ్వడం దారుణమైన విషయం. షాపును వేరే చోటకు తరలించాలి. *–ఆర్.లక్ష్మీరాఘవ*, సాలూరు

నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత వహించాల్సిందే!


రికార్డుల నిర్వహణపై సూచనలిస్తున్న ఈడీ సత్యశ్రీ

బొబ్బిలి రూరల్: ఉపాధి పనులు, రికార్డులు పరిశీలనకు ఈ నెల 21నుంచి కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనుందని ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా రికార్డులన్నీ పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని డ్వామా ఈడీ సత్యశ్రీ సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఉపాధి సిబ్బందిని ఆమె హెచ్చరించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ, చెల్లింపులు, పనులు తదితర అంశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిద్ధం చేయాల్సిన రికార్డులపై సిబ్బందికి అవగాహన కల్పించి, రికార్డులు పరిశీలించారు. ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని, నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఓ సుశీల పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయాలకు పక్కా భవనాలు

బాడంగి: జిల్లాలోని పది మండలాల్లోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయాలకు పక్కా భవనాల నిర్మాణం నిమిత్తం గ్రంథాలయ సంస్థ శాఖ వారు నిధులు కేటాయించినట్టు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎస్ఎస్.మూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు గ్రంథాలయ సంస్థ పర్సన్‌ఇన్‌చార్జి అధ్యక్షుల వారి నోట్ ఉత్తర్వుల మేరకు ఏపీఈడబ్ల్యూడీసీ ఇంజినీరింగ్ శాఖ వారు ఇచ్చిన అంచనాల మేరకు ఒకొక్క దానికి రూ.12.60 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి 26లక్షలు నిధులు కేటాయించారు. పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ కార్యదర్శి వారికి ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రాప్తికి జిల్లాలోని భోగాపురం, నెల్లిమర్ల, గరివిడి, వేపాడ, ఎల్.కోట, మెరకముడిదాం, బాడంగి, రామభద్రాపురం, సీతానగరం, గజపతినగరం మండలాలున్నట్టు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

1నుంచి స్వచ్ఛ విద్యాలయ పక్షోత్సవాలు

- పాఠశాలల్లో 15వ తేదీ వరకు
- ఎస్ఎస్ఏ పీఓ లక్ష్మణరావు

విజయనగరం అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ విద్యాలయ పక్షోత్సవాలను సెప్టెంబరు 1 నుంచి 15 వరకు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ ఈ మేరకు షెడ్యూల్‌ను శనివారం జిల్లా సర్వశిక్ష అభియాన్ కార్యాలయానికి పంపింది. 15 రోజుల పాటు పాఠశాలలను ఎలా ఉంచాలో నిర్ణయిస్తూ సూచనలు పంపారు. పాఠశాల ప్రాంతంలోని ప్రజాప్రతినిధులను, తల్లిదండ్రులను కలిపి స్వచ్ఛ విద్యాలయం, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలి. పాఠశాలలో వన మహోత్సవాలు నిర్వహించాలని షెడ్యూల్‌లో పెట్టారు. పాతబడిన, పాడైన సామగ్రిని తొలగించటం, పాఠశాలకు కావాల్సిన నీటి సదుపాయం సమకూర్చడం కోసం దాతల సహాయంతో ఏర్పాటు చేసుకోవడం వంటి చర్యలు తీసుకోవాలి. విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన పెంచుటకు వివిధ రకాల పోటీలను పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండల స్థాయిల్లోనూ నిర్వహించాలి. స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు నిర్వహణలో భాగంగా స్వచ్ఛ విద్యాలయంపై తయారు చేసిన ప్రేరణాత్మక వీడియోలను, ప్రతిజ్ఞను, ఆరు పాటలను రూపొందించి అందరికీ అందుబాటులో యూ ట్యూబ్‌లో పొందుపర్చామని పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించవలసిన రోజువారీ కార్యక్రమాల వివరాలను వాటితో జతపరిచారు. పక్షోత్సవాల కార్యక్రమాల నివేదికలను ఫోటోలతో పాటు వివరాలను ఏరోజుకారోజు ఎస్ఎస్ఏ జిల్లా అధికారికి పాఠశాల వారీగా ఆయా ప్రధానోపాధ్యాయులు పంపాలని ఎస్ఎస్ఏ పీఓ ఎస్.లక్ష్మణరావు తెలిపారు.

21న మిగులు సీట్లకు కౌన్సెలింగ్

- సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్‌కుమార్

విజయనగరం కంటోన్మెంట్: బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో కొంత మంది చేరని కారణంగా మరిన్ని సీట్లు మిగిలాయని, వెయిటింగ్ లిస్టులో ఉన్న వారంతా ఈ నెల 21న విజయనగరం మర్రి చెన్నారెడ్డి భవన్‌లోని సాంఘిక సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ రాజ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాదికి ఒకటో తరగతికి 200 సీట్లు, 5వ తరగతికి 250 సీట్లు ఆన్‌లైన్ ద్వారా మంజూరు చేశారన్నారు. ఇందులో అడ్మిషన్ స్లిప్పులు పొందినా చేరని స్థానాల్లో వారి తరువాత ఉన్న వెయిటింగ్ లిస్టులోని దరఖాస్తు దారులకు ఈ సీట్లు ఇస్తామన్నారు. ఈ నెల 21న ఉదయం 9 గంటలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

మంత్రి వ్యాఖ్యలపై నిరసన జ్వాల



పార్వతీపురం టౌన్: ర్యాలీలో పాల్గొన్న దళితులు

పార్వతీపురం టౌన్: ఎస్సీలపై ఏపీ మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వాఖ్యలను ఉపసంహరించుకుని వెంటనే క్షమాపణ చెప్పాలని ఎంఆర్‌పీఎస్ ఉత్తరాంధ్ర నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సౌందర్య థియేటర్ నుంచి ప్రధాన రహదారి గుండా రైతు బజార్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దళితులను కించపరుస్తూ ఒక మంత్రి మాట్లాడితే ఇంతవరకు ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఎలాంటి ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి మౌనం వహిస్తుంటే మంత్రిని సమర్థిస్తున్నట్టా లేక దళితులను అవమానిస్తున్నట్టా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై మంత్రి చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం నోరు మెదపకపోతే దళితుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

మంత్రిపై ఫిర్యాదు


వేపాడ: మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఫిర్యాదు చేస్తున్న దళిత నాయకులు

వేపాడ(ఎస్.కోట): ఎస్సీల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి పై తక్షణమే కేసు నమోదు చేయాలంటూ ఏపీ దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.అచ్చారావు తదితరులు వల్లంపూడి పోలీసుస్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. భారత రాజ్యాంగం తమకు హక్కులు కల్పించినప్పటికి అగ్రకులాల రాజకీయ నాయకులు, పాలకులు దమననీతి వల్ల రిజర్వేషన్లు పూర్తిగా అమలు కాలేదన్నారు. దళితుల మనోభావాలను దెబ్బదీసే విధంగా మాట్లాడిన మంత్రిపై తక్షణమే కేసు నమోదు చేయాలంటూ తాడి అచ్చారావుతో పాటు దేబార్కి అప్పారావు, దేబార్కి కిరణ్, రమణ , మరియదాసు, తాతారావు, ముత్యం తదితరులు వల్లంపూడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



‘జరగాలి పెళ్లి.. మళ్లీమళ్లీ’.. అంటూ య
తోటరాముడు కవిత రాస్తాడు. ఒక్క పెళ్లి
అంటూ ప్రసాద్‌లు.. అదేనండీ పెళ్లికాని
పుట్టేది పాపాయని తెలిస్తే చాలు పాపభీ
స్తున్నారు. ఆ పాపమే వెంటాడుతోంది..
తోంది.. మమ్మల్ని బ్రహ్మచారుల్ని చేసే
న్నారు. అమ్మాయిలిప్పుడు ఆషామాషీ
తంగా దూసుకుపోతున్నారు. ఒకప్పుడు
అబ్బాయిదే తుది నిర్ణయం.. ఇప్పుడు న
తలూపితేనే పెళ్లి బాజా మోగుతుంది. వ



వధువు కావలెను

SUNDAY SPECIAL

పాత రోజుల్లో అమ్మాయిలకు పద హారొస్తే.. అబ్బాయిలకు ఇరవై ఏళ్లొస్తే పెళ్లి కానిచ్చేవారు. ఇప్పుడా పరిస్థితే లేదు. పెద్ద చదువులు చదవాలి. చక్కని ఉద్యోగంలో చేరాలి. జీవితంలో స్థిరపడాలి.. అంటూ నేటి యువత పెళ్లిని పట్టించుకోవడం లేదు. ఆలస్యం అమృతం విషం.. అన్నట్టు పుణ్యకాలం కాస్తా గడిచిపోతోంది. వయసు మీరిపోతోంది. అమ్మాయిలు దొరకడం దుర్లభమవుతోంది. పెరిగిపోతున్న ప్రాధాన్యాలే అడ్డుగోడగా నిలుస్తుండటంతో యుక్తవయసు కాస్తా కరిగిపోతోంది. జోడీ దొరక్క లేటు వయసులో మూడుముళ్లు పడితే ఆనందం దూరమవుతుంది. డిమాండ్ల విషయంలో మిస్సమ్మలేమీ మినహాయింపు కారు.


2011 జనాభా లెక్కల ప్రకారం..

జిల్లా జనాభా	23 లక్షల 44వేల 474
పురుషులు	11 లక్షల 61వేల 477
స్త్రీలు	11లక్షల 82వేల 997
స్త్రీ, పురుష నిష్పత్తి	1000 :1088

అమ్మాయిల హవా

- 2011 జనాభా లెక్కల ప్రకారం 6 ఏళ్లలోపు వయసున్న బాల, బాలికల వివరాలు పరిశీలిస్తే బాలికల సంఖ్య కంటే బాలుర సంఖ్య తక్కువగా ఉండటం భవిష్యత్‌లో ఎదురయ్యే ఇబ్బందులను సూచిస్తోంది.
- అప్పటి జనాభా లెక్కల ప్రకారం 2లక్షల 41వేల 657 మంది ఉంటే.. బాలికల సంఖ్య లక్షా 18వేల 387, బాలుర సంఖ్య లక్షా 23వేల 300 ఉన్నారు. ఈ జనాభా లెక్కలు గణన చేసి ఆరేళ్లు పూర్తివుతుండగా.. ప్రస్తుతం మరింత వ్యత్యాసం ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.
- బాలికల సంఖ్య మరింత తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉంటాయని, భవిష్యత్‌లో పురుషులకు పెళ్లి కావాలంటే కాస్త ఇబ్బందులు పడే పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

మంచి రంగు, అందం, చదువు, ఉన్నత కుటుంబానికి చెందిన అమ్మాయిలైతే వరుల కోసం వెతకాల్సిన పరిస్థితులు తగ్గిపోతున్నాయి. అలాంటి వధువుల కోసం మధ్యవర్తులెందరో దుర్భిణి పెట్టి అన్వేషిస్తున్నారు. మంచి కుటుంబం, విదేశీ సంబంధం అంటూ అమ్మాయి తరపు వారిని ఒప్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు. అబ్బాయి ఉన్న తల్లిదండ్రులైతే మంచి కోడలి కోసం పలువురిని వాకబు చేస్తున్నారు. ఏ పెళ్లికో... శుభకార్యానికి వెళ్లినా సరే అక్కడ కనీసం నలుగురైదుగురు తండ్రులు, తల్లులు మంచి సంబంధం, అందంగా ఉంటే అమ్మాయి కావాలంటూ ఎదుటి వారితో సంభాషిస్తుండటం సాధారణమైపోయింది. అమ్మాయి బాగుంటే చాలు.. కట్నం ప్రసక్తే లేదన్న రాజీ ధోరణులు ఆహ్వానించతగిన పరిణామం. ఉన్నత విద్య, మంచి ఉద్యోగం ఉన్న వరుడు తారసపడే వరకు యువతులు ఇప్పుడు భరోసాగా ఉంటున్నారు. మిగతా వారితో పోలిస్తే స్వతంత్ర భావాలున్న వారు పెళ్లికి తొందరపడటం లేదు. భాగస్వామి ఎంపికలో రాజీలేని ధోరణి అవలంబిస్తున్నారు. ఎటొచ్చి మధ్య తరగతి యువకులకే పెళ్లి పెద్ద సమస్యగా మారింది.



ఆలస్యమైతే అనర్థాలు

పెళ్లి ఆలస్యం అయ్యేసరికి తల్లిదండ్రుల్లో ఒకటే ఆందోళన. ఇంటా, బయటా రకరకాల వ్యాఖ్యానాలు ఎదుర్కోవలసి ఉంటుందనే ఆవేదన. అనేక కొత్త సమస్యలు చుట్టుముడుతుంటాయి. వీటిలో శారీరక, మానసిక సమస్యలుంటాయి. బరువు పెరగటమో... బక్క చిక్కటమో.. వెంట్రుకలు రాలిపోవటం.. మారే జీవనశైలితో ఆరోగ్య సమస్యలు దాడి చేసే ప్రమాదం ఉంది. సంతాన పరంగా కూడా సమస్యలు ఎదరవుతాయి.

మళ్లీ కన్యాశుల్కం!

ఒకప్పుడు ఆడపిల
్లలను కన్యాశుల్కం రూపంలో డబ్బులిచ్చి
కొనుక్కునే వారు. ఆ తర్వాత పెళ్లికొడుకులకు
ల్లల తండ్రులు కట్నం రూపంలో ఇవ్వడం మొదలై
ప్రస్తుత పరిస్థితుల ప్రకారం మళ్లీ కన్యాశుల్కం రోజు
ర్యపడనక్కర్లేదు. ఆడపిల్ల పుడితే నట్టింట మహాల
రోజుల్లోంచి... పుట్టింది ఆడ శిశువైతే వదిలించుకోవటమేల
ఆలోచ
కారణం
మొంది
పెరిగిపోవడంతో ఏ ఏటికాయేడు అమ్మాయిల సంఖ్య త
కట్నం ఇచ్చి అమ్మాయిలను వెతుక్కోవలసిన రోజులొ
కొన్నిచోట్ల ముప్పై నుంచి నలభై ఏళ్ల వ
తున్నా నుదుట బాసికం కట్టుకునే యో
కపోతున్నామని మదనపడుతున్నా
వుతుంది బాబూ.. నీకు పిల్లయ
కుతుంది బాబూ అంటూ ఆ
స్తుంటే ఉడుక్కుంటున్నారు

లు చూసి
కూడా మంచి సంబంధ
వేదికల

భరోసా ఇచ్చే భాగస్వామి కోసం..

పుట్టింట్లో నచ్చినట్టు స్వేచ్ఛగా ఉండే అమ్మాయిలు.. అత్త వారింట్లో కూడా అదే వాతావరణాన్ని కోరుకుంటున్నారు. ఈ తరహా భరోసా ఇచ్చే భాగస్వామి కోసం తమ ఆలోచనలను నిర్భయంగా చెప్పేందుకు వెనుకాడటం లేదు. ఉన్నత చదువులు అభ్యసిస్తున్న అమ్మాయిలు వచ్చేవాడు తమ కంటే మెరుగైన చదువు, ఉద్యోగం ఉండాలని చూస్తున్నారు. అలాంటి వ్యక్తి తారసపడితేనే అంగీకరిస్తున్నారు. అందానికి ప్రాధాన్యమిస్తూనే ఉద్యోగం, కుటుంబ స్థితిగతులు, ఆస్తిపాస్తుల ఆధారంగా తుది నిర్ణయానికి వస్తున్నారు. ఎగువ మధ్య తరగతిలో ఎక్కువగా కనిపించే ఈ పోకడ ఇటీవల కాలంలో మధ్య తరగతికి పాకింది.



ముచ్చట అప్పుడు జరిగితేనే
బట్టి సర్దుకుపోవలసి ఉంటుంది.

...మలీల సినిమాలో ...ళ్లికే దిక్కులేదు.. మళ్లీ మళ్లీనా ...ప్రసాద్‌లు నిట్టూరుస్తున్నారు. ...తి లేకుండా గర్భంలో చిదిమే ...అమ్మాయిల జనాభా తగ్గిపో...స్తోంది.. అంటూ వాపోతు...గా లేరు. అన్ని రంగాల్లో అద్భు... పెళ్లి సంబంధం కుదరాలంటే ...సీను మారింది.. అమ్మాయి ...పాపం.. పెళ్లి కాని ప్రసాద్‌లు..

– విజయనగరం మున్సిపాలిటీ

- పెరుగుతున్న పెళ్లికాని ప్రసాద్‌లు
- పడిపోతున్న ఆడపిల్లల జనాభా
- వధువుల కొరతతో నానాపాట్లు
- మారిన అమ్మాయిల ప్రాధాన్యాలు
- నచ్చిన అర్హతలుంటేనే ఆమోదం



...) ...ఆడపి...ెంది. కానీ ...లొచ్చినా ఆశ్చ...క్ష్మి వెలిసిందనే ...ా అనే దౌర్భాగ్యపు ...నలే ఇందుకు ...ం. పురిట్లోనే అంత ...ంచే విష సంస్కృతి ...గ్గిపోతోంది. ఎదురు ...చ్చేశాయి. ఇప్పటికే ...యసు మీద పడు...గానికి నోచుకోలే...రు. పెళ్లెప్పుడ...ూడ దొరు...ట పట్టి

మ్యారేజి బ్యూరోలకు గిరాకీ

కాలం ఎన్నో మార్పులు తెచ్చినట్టు పెళ్లి విషయంలో కొత్త సంస్కృతి ఊపందుకుంది. మధ్యవర్తులు, పెళ్ళిళ్ల పేరయ్యలు తగ్గారు. వీదికో మ్యారేజ్ బ్యూరో వెలిసింది. వధూవరులకు మంచి సంబంధా...పెడతామంటూ జోడిని వెతికి పెడుతున్నారు. తల్లిదండ్రులు ...ం కోసమంటూ ప్రొఫైళ్లతో వెళ్లి మ్యారోజ్ బ్యూరోలు, వివాహ ...ను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు ఆధునిక సమాజంలో మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో వధూవరుల ప్రొఫైళ్లు కూడా పెరిగిపోతున్నాయి. తమకు నచ్చిన భాగస్వామి ఎంపిక కోసం అమ్మాయిలు, అబ్బాయిలు అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తున్నారు. ఆన్‌లైన్‌లో క్లిక్ చేయటం, వివాహ పరిచయం వేదికల వైపు మొగ్గు చూపటం ఇటీవల బాగా పెరిగింది.



అమ్మాయిలు అవునంటేనే..

గతంలో తల్లిదండ్రులు కుదిర్చే వివాహాలకు అమ్మాయిలు మారు మాట్లాడకుండా అంగీకరించేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సరైన జోడీ కావాలని స్వేచ్ఛగా అడుగుతున్నారు. ఎక్కువగా వాళ్లే వరుడి ఎంపికలో భాగస్వామి అవుతున్నారు. ఉన్నత చదువులు, విదేశీ ఉద్యోగం, ఆర్థిక పరిస్థితులు తెలుసుకుని జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుంటున్నారు. **– ఎం.రాజు**, మధ్యవర్తి, విజయనగరం.



జాప్యం చేస్తే తిప్పలే

గతంలో పెళ్లీడు దాటిన వారు అరుదుగా కనిపించేవారు. కుటుంబ భారం, బాధ్యతలతో పెళ్లి వాయిదా వేసుకునేవారు. ప్రస్తుతం చదువు, ఉద్యోగం, ఆర్థికంగా నిలదొక్కుకోవటం లాంటి కారణాలు చెబుతూ పలువురు యువకులు వయసు మీద పడుతున్నా పెళ్లి ధ్యాస మరిచిపోతున్నారు. ఏ వయసులో జరగాల్సిన ...బాగుంటుంది.. లేకపోతే కోరుకున్న సంబంధం దొరకటం కష్టం. ఆ తర్వాత పరిస్థితిని

– బి.నారాయణరావు, సీనియర్ సిటిజన్, విజయనగరం

పాడి పశువులకు గడ్డి వేస్తున్న చంద్రునాయుడు దంపతులు



అదిరిందయ్యా చంద్రం

'ఆడుతూ పాడుతూ పనిచేస్తుంటే అలుపూ సొలుపు ఏమున్నది.. ఇద్దరమొకటై చేయి కలిపితే ఎదురేమున్నది..మనకు కొదవేమున్నది'.. అన్నాడొక కవి. ఆ దంపతులు ఇప్పుడదే చేస్తున్నారు. పాడిని నమ్ముకుంటే ప్రగతి.. అని నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సొంత పొలంలోనే దాణా పండిస్తున్నారు. పాల దిగుబడిలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నాయుడువలసకు చెందిన చంద్రునాయుడు దంపతుల విజయగాథ ఇది.

-రామభద్రపురం

- పది పశువులతో పాడి పరిశ్రమ
- రోజుకు 80 లీటర్ల పాల దిగుబడి
- నెలకు రూ.40 వేల ఆదాయం
- సొంత పొలంలో పశుగ్రాస పెంపకం
- చంద్రునాయుడు దంపతుల విజయగాథ

ఆలోచనలుంటే సరిపోదు.. ఆచరణ కావాలి. అంకితభావం ఉండాలి. అవి పుష్కలంగా ఉన్నాయి కాబట్టే చంద్రునాయుడు సృజనాత్మకంగా ఆలోచించాడు. తగినంత చదువు లేకపోయినా నిరాశ నిస్పృహలకు లోనవలేదు. రూ.5 లక్షల వరకు వెచ్చించి 10 మేలు జాతి పాడి పశువులను కొనుగోలు చేశాడు. భార్యతో కలిసి నిరంతరం కష్టపడుతూ రోజుకు 80 లీటర్ల వరకు పాల దిగుబడి సాధిస్తున్నాడు. నెలకు రూ.40 వేలు ఆర్జిస్తున్నాడు. సొంత పొలంలోనే పాడి పశువులను పెంచుతున్నాడు. అందులోనే ఎకరా పొలంలో పశుగ్రాసాన్ని సాగుచేసి మేతగా అందిస్తూ అధిక పాల దిగుబడి సాధిస్తున్నాడు.



సైలోఫిట్‌లో గడ్డి ముక్కలు వేశాక పేడతో అలికిన దృశ్యం

సైలోఫిట్లతో తగ్గిన ఖర్చు

వేసవిలో దాణా ఖర్చు తగ్గించుకునేందుకు రెండు సైలోఫిట్‌లను ఏర్పాటు చేసుకున్నాడు. వాటిలో జొన్న గడ్డి మొక్కలతో సొంతంగా దాణా తయారు చేసుకుంటూ ఖర్చు తగ్గించుకుంటున్నాడు. పశుసంవర్ధక శాఖ ఒక్కొక్క సైలోఫిట్‌కు రూ.17 వేలు ఇవ్వడంతో నిర్మించాడు. యాభై శాతం రాయితీపై చాప్ కట్టర్ యంత్రం తీసుకొని సొంత పొలంలో సాగు చేస్తున్న మొక్క జొన్నను ముక్కలుగా చేసి సైలోఫిట్‌లో వేసి దాణా తయారు చేసుకుంటున్నాడు. మండల పశువైద్యాధికారి దీన కుమార్ సలహాలు, సూచనలు పాటిస్తూ పాడి పెంపకంలో రైతులు, నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

సొంత పొలంలో పెంచుతున్న పశుగ్రాసం



పాలు పితుకుతున్న చంద్రునాయుడు భార్య





దాణా కలుపుతున్న చంద్రునాయుడు

సైలోఫిట్‌లో దాణా తయారీ విధానం

సైలోఫిట్ నిర్మాణానికి పశు సంవర్ధకశాఖ వారిని సంప్రదిస్తే రూ.17 వేలు మంజూరు చేస్తారు. ఆ మొత్తంతో సైలోఫిట్ నిర్మించుకొని దానిలో మొక్కజొన్న గడ్డిని చాఫ్ కట్టర్ యంత్రంతో ముక్కలుగా కత్తిరించాలి. అవి రెండు గంటల పాటు ఆరిన తరువాత మినరల్ మిక్చర్ బెల్లం, పెరుగు వేసి మొత్తం కలపాలి. కలిపిన మిశ్రమాన్ని సైలోపిట్‌లో వేయాలి. లోపల గాలి తగలకుండా గట్టిగా దట్టించాలి. దానిపై ఎండు గడ్డి వేయాలి. మట్టితో అలికి టార్పాన్ వేసి ఎగరకుండా తాడుతో కట్టాలి. వర్షం నీరు లోపలికి వెళ్లకుండా చేసి 60 రోజులు తరువాత దాన్ని వాడుకోవాలి. రోజుకు సరిపడినంత తీసి మళ్లీ గట్టిగా కట్టాలి.



ఆనందంగా ఉన్నాం

పాడితోనే ఉపాధి పొందుతున్నాను. పాడి పశువులను నమ్ముకొని కష్టపడితే మంచి ఆదాయం సంపాదించవచ్చు. కూలీలపై ఆధారపడకుండా నేను, నా భార్య కలసి సొంతంగా మేపుకొంటున్నాం. నెలకు రూ.40 వేలు సంపాదిస్తున్నాను. నా కుటుంబంతో ఆనందంగా బతుకుతున్నా.

–ఎ.చంద్రునాయుడు, నాయుడువలస

సూచనలు ఇస్తున్న పశువైద్యాధికారులు





పశువైద్యుల సూచనలతో మేలు

పశువైద్యాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే బాగుంటుంది. సొంత పొలంలో పశుగ్రాసాన్ని పెంచుకుంటే మంచిది. అలా అయితే దాణాఖర్చు తగ్గుతుంది. పశుగ్రాసం మేపడంతో పాలు దిగుబడి పెరిగి అధికాదాయం పొందవచ్చు.**– దీనకుమార్**, పశువైద్యాధికారి, రామభద్రపురం

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగ శిక్షణకు 195 మంది ఎంపిక

పార్వతీపురం టౌన్: ఐటీడీఏ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల శిక్షణకు 195 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని పీఓ లక్ష్మీషా తెలిపారు. శనివారం స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో జరిగిన ఎంపికలకు 292 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించగా శిక్షణ కొరకు 195 మంది అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. వీరిలో ఎస్సీ–29, ఎస్టీ–29, బీసీ–134, , ఓసీ అభ్యర్థులు నలుగురున్నారని తెలిపారు.

చురుగ్గా జియోట్యాగింగ్

- డీఎల్‌పీఓ మోహనరావు


డీఎల్‌పీఓ మోహనరావు

గుర్ల: పల్లెల్లో ఇళ్లు ....ఇతర నిర్మాణాలకు సంబంధించి చేపడుతున్న జియోట్యాగింగ్ జిల్లా వ్యాప్తంగా చురుగ్గా జరుగుతోందని డీఎల్‌పీఓ యు. మోహనరావు తెలిపారు. మండలంలోని పాలవలస పంచాయతీ కార్యదర్శి బి.ఉమపై ఉన్న ఫిర్యాదు మేరకు విచారణ చేబట్టడానికి శనివారం ఆయన గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయనగరం డివిజన్‌లో 552 గ్రామ పంచాయతీలలో ఉన్న నివాసాలన్నింటినీ జియో ట్యాగింగ్ పరిధిలో తీసుకురానున్నట్టు చెప్పారు. మొరకముడిదాంలో 19 గ్రామాల్లోను.. చీపురుపల్లి –9, దత్తిరాజేరు–7, డెంకాడ–8, మెంటాడలోని ఆరు గ్రామాల్లో సర్వే నెమ్మదిగా జరుగుతోందని చెప్పారు. సర్వేలో భాగంగా ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, బడి, గుడి, పార్కులు, మిల్లులు, కుటీర పరిశ్రమలు, కాలువలు, కరెంట్ స్తంభాలు, సీసీ రోడ్లు, ఇతర నిర్మాణాలన్నింటినీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తామన్నారు. సర్వే కోసం ప్రత్యేకమైన యాప్‌ను రూపొందించామని, ఈ యాప్ ద్వారా ఇంటి ఫొటో తీసి, యజమాని పేరు, ఆధార్‌తో లింక్ చేసి జియోట్యాగింగ్‌లో పొందుపరుస్తామని తెలిపారు. అనంతరం ఇంటికి ఓ నంబర్ కేటాయిస్తామని, అదే శాశ్వత ఇంటి నంబర్‌గా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఈ నెల 25 లోపు సర్వే పూర్తి చేస్తామన్నారు. ఇదిలా ఉంటే సర్వే ద్వారా ఇంటి పన్ను పెరుగుతుందని వస్తున్న వార్తలో వాస్తవం లేదన్నారు.

కవితలదే హవా..

- ప్రముఖ కవి లక్ష్మణరావు


కవి లక్ష్మణరావును సత్కరిస్తున్న కౌముది పరిషత్ ప్రతినిధులు

విజయనగరం టౌన్: మినీ కవితలు, నానీలు, హైకూలు, రెక్కలు నేటి సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నాయని ప్రముఖ కవి పి. లక్ష్మణరావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక గురజాడ గ్రంథాలయంలో కౌముదీ పరిషత్ ఆధ్వర్యంలో మినీ కవితల ప్రక్రియలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కవి లక్ష్మణరావు మాట్లాడుతూ, చిన్న కవితలు చదివినా విన్నా వెంటనే హృదయాల్ని హత్తుకుంటాయన్నారు. హాస్యం, వ్యంగ్యం, చమత్కారం ఎక్కువగా ఉండడంతో పాటు సామాజిక, రాజకీయ విషయాలు ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. అనంతరం కవి లక్ష్మణరావును అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ధవళ సర్వేశ్వరరావు అధ్యక్షత వహించగా, నేరెళ్ల వెంకటరావు సన్మానకర్తగా వ్యవహరించారు. కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్స్ పోస్టులకు ఇంటర్వ్యూలు

పార్వతీపురం టౌన్: ఇటీవల వెలువడిన స్టాఫ్‌నర్స్‌ల నియామక ప్రక్రియకు 84 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, శనివారం వారికి స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 21 పోస్టులకు మొత్తం 84 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని పీఓ లక్ష్మీషా తెలిపారు. ఎంపికైన వారి జాబితాను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీఓతో పాటు డీఎంహెచ్‌ఓ పద్మ, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి ఉషశ్రీ, పార్వతీపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటిండెంట్ డాక్టర్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. పాము




పాముకాటుకు గురైన మహిళ

- పెరుగుతున్న పాముకాటు బాధితులు
- 7 నెలల్లో 918 మందిని కరిచిన సర్పాలు
- ఇద్దరు మృతి..
- అప్రమత్తతే ప్రధానం : వైద్యులు

పాముల్లో రకాలు..

నాగుపాము, తాచు, కట్ల, రక్త పింజరి రకాలు ప్రమాదకరమైనవి. ఇవి కరిస్తే పైరెప్పలు వాలిపోవడం, మింగుడు పడకపోవడం, కాళ్లు, చేతులు నీరసంగా అయిపోవడం, ఊపిరితీసుకోవడం కష్టంగా ఉంటుంది. బాధితులకు వెంటనే ఏఎస్‌వీ (యాంటీ స్నేక్ వీనమ్) వ్యాక్సిన్ వేయాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

రాత్రి వేళ పొలంలోకి, బయటకు కాలినడకన వెళ్లేటప్పుడు టార్చ్‌లైట్‌తో పాటు కర్ర, చెప్పులు వేసుకుని వెళ్లాలి. ఇళ్లకు రంధ్రాలు ఉంటే వాటిని మూసి వేయాలి. పొలంలోకి వెళ్లేటప్పుడు రబ్బరు బూట్లు ధరిస్తే మంచిది. పూరి ఇళ్లలోను, పొలాలకు దగ్గరగా ఉన్న ఇళ్లల్లో నేలపై పడుకోకూడదు.

జనవరి నుంచి జూలై నెలాఖారు నాటికి పాముకాటు బాధితులు

నెల	బాధితులు
జనవరి	59
ఫిబ్రవరి	57
మార్చి	86
ఏప్రిల్	75
మే	112
జూన్	201
జూలై	328

విజయనగరం ఫోర్ట్:

వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పాముల సంచారం ఎక్కువ కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతుంటారు. ముఖ్యంగా జూన్, జూలై, ఆగస్టు నెలల్లో అయితే గ్రామీణ ప్రాంతాల్లో పాముకాటు బారిన ఎక్కువ మంది పడుతుంటారు. ఏడు నెల కాలంలో 918 మంది పాముకాటుకు గురయ్యారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క జూన్, జూలై నెలల్లోనే 529 పాము కాటుకు గురవ్వగా, వీరిలో ఇద్దరు మృతి చెందారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తామో.. పాముల పట్ల కూడా అంతే అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వర్షాకాలంలో పాములు బహిరంగ ప్రదేశాల్లో ఎక్కువగా సంచరిస్తాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉంది. కావున పాముల పట్ల జాగ్రత్త వహించాలి. పాము కరిచిన వెంటనే అలసత్వం వహించకుండా వీలైనంత త్వరగా ఆస్పత్రికి తీసుకెళ్లాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నాటు వైద్యం ఆధారపడకూడదు.

పురుషులే అధికం..

పాము కాటుకు గురైన వారిలో మహిళలకంటే పురుషులే అధికంగా ఉన్నారు. 918 మంది పాము కాటుకు గురికాగా వారిలో 612 మంది పురుషులుకాగా మహిళలు 306 మంది ఉన్నారు.

నడిపించకూడదు



పాము కరిచిన వెంటనే బాధితుడ్ని నడిపించకూడదు. అలాగే నోటితో విషం తీసే వంటి పనులు మానుకోవాలి. కనురెప్పలు వాలినా, నోటి నుంచి గాని ఇతర శరీర భాగాల్లోనుంచి గాని రక్తం వచ్చినా వెంటనే వైద్యుడికి చెప్పాలి.

– డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి, జనరల్ ఫిజీషియన్, కేంద్రాస్పత్రి

వృద్ధులకు కళ్లజోడు, చేతికర్రలు



విజయనగరం కంటోన్మెంట్: అరవై సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు చేతికర్రలు, చెప్పులు, కళ్లజోడు ఉచితంగా అందజేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏ.డి ఎం. సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన సాక్షితో మాట్లాడుతూ, జిల్లాలోని 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులంతా తమ ఆధార్, రేషన్ కార్డులను జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే బస్సుల్లో రాయితీ కోసం గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం కలెక్టరేట్‌లోని ఏడీ కార్యాలయాన్ని లేదా 08922–273768 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఉచిత శిక్షణ :

ఆర్మీ ర్యాలీలో చేరేందుకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులకు 30 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు సెట్విజ్ సీఈఓ ఎం. సత్యనారాయణ తెలిపారు. శిక్షణ పొందగోరు అభ్యర్థులు ఆయా అర్హతలననుసరించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హత, కుల ధ్రువీకరణ, ఆదాయ, రేషన్, ఆధార్ కార్డుల జిరాక్స్‌లు, రెండు ఫొటోలతో సెట్విజ్, విజయనగరం కార్యాలయానికి హాజరు కావాలని సీఈఓ సత్యనారాయణ తెలిపారు.

అక్రమ లేఅవుట్లపై నివేదికలు ఇవ్వండి..


- జేసీ–2 నాగేశ్వరరావు


మాట్లాడుతున్న జేసీ–2 నాగేశ్వరరావు, ఆర్డీఓ శ్రీనివాసమూర్తి

విజయనగరం కంటోన్మెంట్:

డివిజన్‌లో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన లేఅవుట్లపై నివేదికలు అందించాలని జేసీ–2 కె. నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, సర్వేయర్లు, ఆర్‌ఐలు హౌసింగ్ ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ ఎస్. శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేసీ–2 నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్‌వాడీ భవనాలకు అవసరమైన స్థల సమీకరణ చేయాలన్నారు. పౌరసరఫరాల శాఖలో బయోమెట్రిక్ ఇబ్బందులున్న కేసులకు వీఆర్వో, వీఆర్‌ఏల అథెంటికేషన్ ద్వారా సరుకులు ఇవ్వాలన్నారు. ప్రతి మండలంలోనూ ఆహార సలహా సంఘ సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి సోమవారం అన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించి ప్రగతిని నమోదు చేయాలన్నారు.

నిలకడగా 'తోటపల్లి' ప్రవాహం



గరుగుబిల్లి: తోటపల్లి రిజర్వాయర్ ప్రవాహం నిలకడగానే ఉందని ప్రాజెక్ట్ డీఈ పాండు, ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ, ఒడిశాలో కురుస్తున్న వర్షాలకు పైనుంచి 4 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, రెండు గేట్ల ద్వారా దిగువకు 1,700 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నట్లు చెప్పారు. అలాగే కుడి ప్రధాన కాలువ ద్వారా, పాత ఎడమ, కుడి కాలువల ద్వారా 1,100 క్యూసెక్కుల సాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం 2.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం1.9 టీఎంసీల నీరు ఉందన్నారు.

మార్క్‌ఫెడ్‌లో
మగ్గుతున్న ఎరువులు

- రూ.3.85 కోట్ల ఎరువులు రెండేళ్ల నుంచి నిల్వ
- ప్రస్తుతం పనికి రాని స్థితిలో 7 వేల టన్నుల ఎరువులు
- నిల్వ ఉన్నవి వదిలేసి 11 వేల టన్నులు కొనుగోళ్లు
- ఎరువుల నిల్వల అద్దెల కోసం రూ.కోటిన్నర పైగా చెల్లింపులు

విపత్తుల సమయంలో పంట కోల్పోయిన రైతుకు సాయం అందించాలంటే సవాలక్ష ప్రశ్నలు, విచారణలు జరిపే అధికారులు... రూ.కోట్ల రూపాయల ఎరువులు రెండేళ్లుగా ప్రయివేటు గోదాముల్లో మగ్గుతున్నా పట్టించుకోవడం లేదు. తీరా గోదాముల అద్దెగా రూ.కోటిన్నరకు పైగా చెల్లించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కూడా వాటి జోలికి పోకుండా కొత్తగా 11వేల టన్నుల ఎరువులు కొనుగోలు చేశారు. గోదాముల యజమానుల సంక్షేమానికి పరోక్షంగా సాయపడుతున్నారు. ఇది తెలిసిన రైతులు విస్మయం చెందుతున్నారు. అధికార యంత్రాంగం తీరును దుమ్మెత్తిపోస్తున్నారు.



మార్క్‌ఫెడ్‌లో నిల్వ ఉండి పాడయిన ఎరువులు

విజయనగరం కంటోన్మెంట్:

జిల్లా అధికారులు 2014–15, 2015–16 సంవత్సరాల్లో రూ.3.85 కోట్ల విలువయిన 7 టన్నుల ఎరువును వివిధ కంపెనీల నుంచి కొనుగోలు చేశారు. వీటిని జిల్లాలోని లంకాపట్నం, ఎన్‌డీఆర్ గోదాముల్లో నిల్వ చేశారు. తొలుత ధరలు కుదరలేదని పంపిణీకి ఆలస్యం చేశారు. ఆ తరువాత పంపిణీ ప్రారంభించారు. అప్పటికే ఖరీఫ్ సగం పూర్తికావడం, ఎరువులు పనిచేయడం లేదని కొందరు వెనుకకు పంపించేయడంతో వాటిని వదిలేశారు. జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై విక్రయించాల్సి ఉన్నా ఆ దిశగా అధికారులు ఆలోచించ లేదు. ఫలితం.. ఎరువులు ప్రయివేటు గోదాముల్లో మగ్గుతున్నాయి. వాటిని నిల్వ ఉంచేందుకు ఏటా గోదాముల యజమానులకు రూ.కోట్లు అద్దె చెల్లిస్తున్నారు. వాటిని తీయాలంటే చినిగిపోయే పరిస్థితులు నెలకొనడంతో అటు అధికారులు, ఇటు యంత్రాంగం కిమ్మనకుండా ఊరుకుంటోంది.

కొత్తగా 11వేల టన్నుల విక్రయం..

ఏడు వేల టన్నుల ఎరువులు గోదాముల్లో నిల్వ ఉంచుతూ పాడయిపోతున్నా పట్టించుకోని అధికారులు ఆ తరువాత మరో 11వేల టన్నుల ఎరువులను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. వీటిని ఏదో విధంగా ధర తగ్గించో లేక సబ్సిడీపైనో అందజేయకుండా వాటికి అద్దెలు కడుతూ వేరేగా ఎరువులు కొనుగోలు చేసి పంపిణీ చేస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వక నిర్లక్ష్యమేనని పలువురు ఆరోపిస్తున్నారు.

దాచేందుకు రూ.కోటిన్నర అద్దె..

జిల్లాలోని పీఏసీఎస్‌ల ద్వారా విక్రయించేందుకు కొనుగోలు చేసిన ఎరువులను పంపిణీ చేయకపోయినా వాటిని నిల్వ ఉంచేందుకు సుమారు కోటిన్నర వరకూ వెచ్చించడం గమనార్హం. ప్రయివేటు గోదాముల్లోనే 60 శాతం పైగా ఎరువులు నిల్వ ఉంచి వారి ధర ప్రకారం అద్దెలు చెల్లిస్తున్నారు.



యూరియా నిల్వ ఉంచిన గోదాము

ప్రభుత్వ గోదాములు లేక..

జిల్లాలోని వేర్ హౌస్ కార్పొరేషన్ ద్వారా గోదాములు సరిపడా లేకపోవడంతో పౌరసరఫరాల సంస్థకు బియ్యం నిల్వ చేసుకునేందుకు ఇతర జిల్లాలను ఆశ్రయిస్తోంది. ఇందుకోసం కోట్లాది రూపాయల రవాణా, అద్దెలను భరిస్తోంది. మరి ఇక్కడ వృథాగా ఎరువులను దాచి ఉచితంగా అద్దెలు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారు 12 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములకు పాడయిన ఎరువులను దాచి అద్దె చెల్లించడం ఎంత వరకూ సబబని, అదే పౌరసరఫరాల సంస్థ వినియోగించుకుంటే రవాణా, అద్దెల భారం అదనంగా కలసి వచ్చేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రాజుల సొమ్ము రాళ్ల పాలు, ప్రభుత్వ సొమ్ము పరుల పాలన్న నానుడి మన అధికారులు నిజం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై వివరణ కోరేందుకు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌ను ఫోన్‌లో 'సాక్షి' సంప్రదించినా స్పందన లేకుండా పోయింది.

ఆదిభట్ల విగ్రహ నిమజ్జనం

- హాజరైన అభిమానులు, సాహితీప్రియులు



విగ్రహానికి పూలమాల వేస్తున్న కళాపీఠం ప్రతినిధులు

విజయనగరం టౌన్: స్థానిక గాంధీ పార్కులో వెన్‌లక్ గ్రంథాలయం ఆవరణలో ఉన్న ఆదిభట్ల విగ్రహాన్ని కొందరు దుండగులు గత నెలలో ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఆ విగ్రహ స్థానంలో నూతన విగ్రహాన్ని పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ధ్వంసమైన విగ్రహాన్ని ఆదిభట్ల కళాపీఠం ప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విగ్రహానికి శనివారం పూజలు జరిపారు. ఎస్పీ జి.పాలరాజు పాలాభిషేకం చేశారు. అనంతరం అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో పూసపాటిరేగ మండలం తిప్పలవలస వద్ద ఉన్న సముద్రం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఆదిభట్ల మనుమరాలు కామేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి, మంజూష, వంశీలతో పాటు ఆదిభట్ల కళాపీఠం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాలరావు, శ్రీ ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపకురాలు, మూవీ ఆర్టిస్టు పడాల కళ్యాణి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజఈతగాళ్ల సాయంతో సముద్రంలో విగ్రహం నిమజ్జనం చేయించారు. కార్యక్రమంలో హరికథకురాలు కాళ్ల నిర్మల, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

గిరిజనులపై చులకన భావం తగదు

- ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మి అప్పలరాజు దొర



సమావేశంలో మాట్లాడుతున్న అప్పలరాజు దొర, రమణ

విజయనగరం పూల్‌భాగ్: గిరిజనులపై అధికారపార్టీ నేతలకు చులకన భావం తగదని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మి అప్పలరాజు దొర అన్నారు. స్థానిక అమర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన 526 ఎకరాల్లో 180 ఎకరాలను స్థానిక గిరిజనులు స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చిన తర్వాతే ఇక్కడ పనులు ప్రారంభిస్తామని చెప్పిన ప్రజా ప్రతినిధులు మాట తప్పి రాత్రికి రాత్రి అధికారులకు ఫోన్ చేసి అట్టహాసంగా యూనివర్సిటీ ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భూమి ఇచ్చిన రైతులు, గిరిజనులను సభకు దూరంగా నెట్టేయటం సబబుకాదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా గిరిజనుల పట్ల చిన్న చూపు చూస్తున్నారన్నారు. ప్రహరీ శంకుస్థాపనకు గిరిజన ప్రజాప్రతినిధిని, గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగ జేఏసీకి తెలియపరచకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి రొంగలి రమణ పాల్గొన్నారు.

గాంధీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు తగవు

విజయనగరం అర్బన్: మహాత్మాగాంధీ కుటుంబ సభ్యులపై ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ జిల్లా కమిటీ ఖండించింది. పార్టీ స్థానిక కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానం చేశారు. మహాత్మాగాంధీ దేశానికి చేసిన త్యాగాన్ని ప్రపంచమంతా ఆదర్శంగా తీసుకుందని, అలాంటి వ్యక్తి కుటుంబ సభ్యులపై అదుపులేని వ్యాఖ్యలు తగవని పేర్కొన్నారు. గాంధీ కుటుంబ సభ్యులు తాగి తందనాలాడారని, అందుకే ఎలాంటి పదవులు ఇవ్వొద్దంటూ గాంధీ పేర్కొన్నారని చెప్పడం విచారకరమన్నారు. పార్లమెంట్ సభ్యుడై ఉండి ఇలాంటి దిగజారుడు ప్రవర్తన సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జిల్లా కమటీ సభ్యులు పాల్గొన్నారు.

సెలవు మంజూరుపై హర్షం

విజయనగరం అర్బన్: సమైకాంధ్ర ఉద్యమంలో భాగంగా 60 రోజుల సమ్మెకాలాన్ని వేతన సెలవు దినాలుగా ఆర్టీసీ సంస్థ పరిగణించడంపై ఆర్టీసీ కార్మిక పరిషత్ రీజనల్ కమిటీ, ఎన్‌ఎంయూ రీజనల్ కమిటీలు శనివారం ఓ ప్రకటనలో హర్షం ప్రకటించాయి. ఆర్టీసీ ఉద్యోగుల వినతిని ప్రభుత్వం గౌరవించడం ఆనందంగా ఉందని కార్మిక పరిషత్ రీజనల్ కార్యదర్శి సీహెచ్.దుర్గరాజు, ఎన్‌ఎంయూ రీజనల్ కార్యదర్శి బీఎస్ రాములు పేర్కొన్నారు.

2,700 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

- డీఎస్‌వో శాంతి కుమారి

విజయనగరం కంటోన్మెంట్: పొగరహిత జిల్లాగా తీర్చదిద్దడంలో భాగంగా గ్యాస్ కనెక్షన్లు లేని ప్రభుత్వ పాఠశాలలకు కనెక్షన్లు ఇస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి జె.శాంతికుమారి తెలిపారు. స్థానిక విలేకరులతో ఆమె శనివారం మాట్లాడారు. డీఈఓ అరుణకుమారితో సమావేశమై గ్యాస్ కనెక్షన్లు అవసరమయిన పాఠశాలల జాబితాను సిద్ధం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,700 గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇందులో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. ఒక్కో పాఠశాలకు ఎన్ని సిలిండర్లు ఇవ్వాలన్న దానిపై జేసీ శ్రీకేష్ బి.లఠ్కర్ ఆదేశాల ప్రకారం నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పాఠశాలల పేరున ఆరు వేల సిలెండర్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. నెలాఖరులోగా కనెక్షన్లను పాఠశాలల పేరున ఇస్తామని తెలిపారు.

పోరాటంతోనే సమస్య పరిష్కారం

- అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు



కోట వద్ద సదస్సులో మాట్లాడుతున్న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు

విజయనగరం పూల్‌బాగ్:

పోరాటంతోనే అగ్రిగోల్డ్ బాధితుల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక కోట వద్ద అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వటానికి ఈ చైతన్య యాత్రలు పెడుతున్నామన్నారు. వచ్చే నెల 17వ తేదీలోపు స్పష్టమైన విషయం తెలియజేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. వెయ్యి రూపాయల చెక్కు బౌన్సు అయితే కోర్టులో కేసు పెడుతున్నారని, అటువంటిది రూ.7 వేలు కోట్లు చెక్కు బౌన్సు అయితే ప్రభుత్వం ఏమి చేయలేకపోతోందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు కొల్లగొట్టడంలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉండడమే దీనికి కారణమన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన అగ్రిగోల్డ్ బాధితుల కుటుం బాలకు రూ.ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చినహామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ధర్మాన్ని కాపాడలేని స్థితిలో ఉందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించకపోవటంతో వందల కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. జిల్లాలో మృతి చెందిన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.ఐదు లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు, వేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తిరుపతిరావు, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఇ.వి.నాయుడు, జిల్లా అధ్యక్షుడు ఎం.సూరప్పడు, లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి దయానంద్, జిల్లా అభివృద్ధి వేదిక నాయకులు షణ్ముఖరావు, ఏపీజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.అప్పలరాజు దొర, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ , అధిక సంఖ్యలో ఖాతాదారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

నృత్య ఉపాధ్యాయురాలికి సన్మానం



విజయనగరం రూరల్: దుప్పాడలోని అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాధాకృష్ణ సేవా సమితి సభ్యులు స్థానిక మహారాజా నృత్య కళాశాల నృత్య ఉపాధ్యాయురాలు దామరాజు హిమబిందును శుక్రవారం రాత్రి సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, నాట్యరంగంలో విశేష సేవలందిస్తున్నందుకు గాను హిమబిందును సత్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాధాకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు ముని శ్రీరామకృష్ణ, కార్యదర్శి పల్లా లావణ్యయాదవ్, మానస జ్యోతి, కేవీఎస్ మౌనిక, ఎం.రోజా పాల్గొన్నారు.

కన్న ప్రేమ కంటే దత్తత ప్రేమ గొప్పది

విజయనగరం ఫోర్ట్: కన్నప్రేమ కంటే దత్తత ప్రేమ గొప్పదని ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్ అన్నారు. శనివారం స్థానిక శిశుగృహాలో అనంతపురానికి చెందిన కృష్ణారావు, సంతోషి దంపతులకు నాలుగు నెలల ఆడశిశువును దత్తత ఇచ్చారు.

ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ, దత్తత పక్రియను ఆన్‌లైన్ ద్వారా సులభతరం చేయడం జరిగిందన్నారు. చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ ఉషారాణి, డీసీపీయూ లక్ష్మి, పి.శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

హిమగిరి - అనేబుల్ క్రియేషన్
సప్తగిరి -లై
లీలామహల్ - జయ జానకి నాయక
రంజని - ఆనందో బ్రహ్మ
శివరంజని - ఆనందో బ్రహ్మ
ఎన్‌సీఎస్ - లై
న్యూపూర్ణ -నేనే రాజు నేనే మంత్రి
ఆదిత్య - నక్షత్రం
కృష్ణా -జయ జానకి నాయక

ఐనాక్స్ :
ఆనందో బ్రహ్మ
నేనే రాజు నేనే మంత్రి
జయ జానకి నాయక
ఫిదా
అనేబుల్ క్రియేషన్

గ్యాస్ సమాచారం

గ్యాస్ ఏజెన్సీ	బుక్ చేసిన తేదీ	డెలివరీతేదీ
సాయి హెచ్‌పీ(234523)	20	22
ఎన్‌సీఎస్ (224177)	20	22
ఎన్‌వీఆర్ (225810)	20	22
శ్రీనివాస(224301)	20	22

రైతుబజారు ధరలు (శనివారం)

కూరగాయలు	ధర		
వంగ(తెలుపు)	రూ.26	బంగాళాదుంపలు	రూ.10
వంగ(నలుపు)	రూ.24	అల్లం	రూ.55
టమాటా దేశవాళీ	రూ.45	పచ్చిమిర్చి	రూ.44/54
టమాటా హైబ్రిడ్	రూ. 38	వెల్లుల్లి	రూ.48
బెండ	రూ.22	గోరుచిక్కుడు	రూ.28
కాకర	రూ.18	మునక్కాడలు	రూ.48
బీర	రూ.20	కాప్సికమ్	రూ.45
క్యాబేజీ	రూ.22	కీరదోస	రూ.24
పొడుగు చిక్కుడు	రూ.27/32	నక్కదోస	రూ.18
క్యారట్	రూ.26	కంద	రూ.28
దొండ	రూ.26	చామ	రూ.22
బీట్‌రూట్	రూ.34	ఫ్రెంచ్ బీన్స్	రూ.47
ఉల్లిపాయలు	రూ.23	పొటల్స్	రూ.44
		ఆగాకరకాయలు	రూ.44/78

కనులపండువగా సీతారామ కల్యాణం



రూరల్: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

విజయనగరం టౌన్: పట్టణంలోని శంకరమఠంలో శనివారం రాత్రి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మఠం కార్యదర్శి జీఎస్.మూర్తి మాట్లాడుతూ, శ్రావణమాస త్రయోదశి పునర్వసు నక్షత్రం సందర్భంగా అభిషేకాలు నిర్వహించి, కల్యాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో టీఎస్.ప్రకాశరావు, వైవీ.బుచ్చిరాజు దంపతులు, శంకరమఠం అధ్యక్షుడు బుచ్చిబాబు, కోశాధికారి నేమాని రామం, సభ్యులు ప్రకాశరావు, సహాయ కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, అర్చకులు సీతారామ్, చంద్రమౌళి, నానాజీ, మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా..

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన రామనారాయణం ప్రాజెక్ట్‌లో సీతారామ కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు అగ్నిహోత్రం నాగవర్థన్‌కుమార్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలతో ఆగమ శాస్త్ర ప్రకారం సీతారామ కల్యాణం జరిపించారు. కార్యక్రమానికి ముందుగా ఉదయం ఏడు గంటలకు స్వామివారికి స్నపనాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్ర నామ కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం 10 గంటలకు కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం నాగరత్నమ్మ, నీరజవల్లి, చంద్రకళ, విక్రమాదిత్య చక్రవర్తి, వేణుగోపాలరెడ్డి, రమణ అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు పాటుపడాలి



కార్యకర్తలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గీత

విజయనగరం రూరల్: పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని టీడీపీ నాయకురాలు, ఎమ్మెల్యే మీసాల గీత పిలుపునిచ్చారు. మండలంలోని దుప్పాడలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వ శిక్షణ శిబిరంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడానికి ఇప్పటినుంచే కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కార్యకర్తలకు ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పలువురు ఫొటోగ్రాఫర్లను సత్కరించారు. కార్యక్రమంలో శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవార్డుతో మరింత బాధ్యత

- పైడితల్లి ఆలయ ఈఓ భానురాజా



భానురాజాను సత్కరిస్తున్న రామాలయ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది

విజయనగరం టౌన్: అవార్డులతో బాధ్యతలు మరింత పెరుగుతాయని పైడితల్లి ఆలయ ఈఓ పీవీఏవీఎస్ భానురాజా అన్నారు. శనివారం స్థానిక ఎలుగుబంటి వారి వీధిలో ఉన్న రామాలయంలో కమిటీ సభ్యులు భానురాజాతో పాటు స్థానిక కలెక్టరేట్‌లో వికలాంగుల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కుమార్‌ను సత్కరించారు. వీరిద్దరికీ ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈఓ భానురాజా మాట్లాడుతూ, ఈ ఏడాది అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజ్జపు ప్రసాద్, కౌన్సిలర్ రూపవాణి, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించుకోవాలి'

విజయనగరం కంటోన్మెంట్: సీనియర్ సిటిజన్లు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని డీఎల్ఎస్ఏ సభ్యుడు ఎస్.రహీం తెలిపారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని సీనియర్ సిటిజన్ క్లినిక్‌వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్డీఓ కార్యాలయంలో ప్రతి శనివారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సీనియర్ సిటిజన్ పేనల్ లాయర్ ఎంజేవీఎస్ఎన్ తాడిరాజు అందుబాటులో ఉంటారని, ఆయన ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. డివిజన్‌లోని అన్ని మండలాల్లోని తహసీల్దార్లకు సీనియర్ సిటిజన్లు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అలాగే డివిజన్‌లోని 99899 42453, 94404 34817 నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసుకోవచ్చన్నారు. సమావేశంలో అప్లికెంట్ ట్రిబ్యునల్ సభ్యుడు సీహెచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి పర్యటన నేడు

విజయనగరం రూరల్: విజయనగరం మండలం రాకోడు గ్రామంలో కేంద్ర విమానయానశాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ఆదివారం ఉదయం పర్యటించనున్నారని జొన్నవలస పశువైద్యాధికారి ఆర్.శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఏడాదికో దూడ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొనాలని ఆమె కోరారు.

సర్వసభ్య సమావేశం నేడు

విజయనగరం టౌన్: పట్టణంలోని కోటవద్ద నున్న అరవిందాశ్రమంలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఘంటసాల స్మారక కళాపీఠం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కళాపీఠం అధ్యక్షుడు పీవీ నరసింహరాజు (బుచ్చిబాబు) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఆర్థిక నివేదిక, నూతన కార్యవర్గ ఎంపిక చేపడతామని పేర్కొన్నారు. సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

వైఎస్సార్ నగర్‌లో చోరీ

విజయనగరం టౌన్: పట్టణంలోని కొండకరకం పంచాయతీ వైఎస్సార్‌నగర్‌లో నివాసముంటున్న పెంటా నాగేశ్వరరావు ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పాల్పడ్డారు. టూటౌన్ పోలీసులందించిన వివరాలిలా ఉన్నాయి. ఇంట్లో ఉన్న రెండు మొబైల్ ఫోన్లు, పావుతులం ఉంగరం, మూడు తులాల వెండి మొలతాడును దొంగలు దోచుకెళ్లారు. బాధితుని ఫిర్యాదు మేరకు టూటౌన్ ఎస్సై అశోక్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వంట పాత్రల పంపిణీ

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ, చిల్లపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు, ఇతర సరుకులను ఎమ్మెల్యే మీసాల గీత శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వస్తువులను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సైలాడ అరుణ, అధికార పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజించండి..

విజయనగరం కంటోన్మెంట్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు ప్రజలకు అవగాహన కల్పించడానికి కళాజాతాలు నిర్వహిస్తున్నారు.

ఇందులోభాగంగా శనివారం పట్టణంలోని పలుచోట్ల అవగాహన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాబృంద ప్రతినిధి వి. శ్రీనివాసరాజు మాట్లాడుతూ, విభూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతే మహా గణపతి అన్న నాటికను ప్రదర్శిస్తున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం పాడవుతుందని చెప్పారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌనీ
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానన కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) ఠుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమట్ 2) చరమ
3) దద్రీక 4) అధివస

51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నీషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్థూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్టుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
1) చిదంబర స్టేడియం
2) చినస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(½)} + (9)^{(½)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March






b) March, April
c) April, May
d) January, February
e) None of these

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{½} + 9^{½} = ?^3 + \sqrt{8} - 340$
3 + 340 = $?^3$
343 = $?^3$
? = 7 ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
156 + ? + 26 = 252
? = 70 ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
324 × 6 + 1849 × 7.5 = ?
? = 15811 ≅ 15810
Ans: a

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
∴ ? = 8–5 ⇒ 3 ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
8 × 86 = ? + 181
688 = 181 + ?
? = 507 ≅ 505 ***Ans: b***

6. In April:
$= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$
Ans: c

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal.
Ans: d

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250
Ans: c


12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$
Ans: b

13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
≅ 32% ***Ans: a***

14. Required average
$= \frac{200+250+100+350+400+500}{6}$
$= \frac{1800}{6} = 300$
Ans: e

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***


20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236
Ans: c

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m.
Ans: c

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



కనుక్కోండి


E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T




పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది




గుర్తించండి



పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



గురజాడది వందేళ్ల ముందుచూపు

- ప్రముఖ రచయిత్రి చాగంటి తులసి



పుస్తకావిష్కరణ చేస్తున్న చాగంటి తులసి, రామతీర్థ, జగద్దాత్రి తదితరులు

విజయనగరం టౌన్: కన్యాశుల్కం నాటక రచయిత, తెలుగు వెలుగు జాడ గురజాడ అప్పారావుకు వందేళ్ల పైబడిన ముందు చూపు ఉందని ప్రముఖ రచయిత్రి చాగంటి తులసి పేర్కొన్నారు. స్థానిక గురజాడ పబ్లిక్ స్కూల్‌లో మెజాయిక్ సాహిత్య సంస్థ నిర్వహణలో రచయిత రామతీర్థ రచించిన 'జెండాపై గురజాడ' పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకాన్ని వం దేళ్ల పైబడిన ముందుచూపుతో రచించారన్నారు. ఏడేళ్ల వయసు నుంచి గురజాడతో ప్రయాణం చేశానని, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, ముత్యాలసరాలు పాటలు పాడానన్నారు. రచయితలకు వృద్ధాప్యం ఉండదని, కన్యాశుల్కంలో గురజాడ ఆశించిన సమాజంలో మార్పులు మరో 30 ఏళ్లలో వస్తాయంటే అప్పటి వరకూ బతికే ఉంటామని ఆయన చెప్పారన్నారు. గురజాడ చెప్పినవి ఆచరణలో చేస్తే పుస్తకంలోని పాత్రలు సజీవంగా ఉంటాయన్నారు. ఆయన పాత్రల్లో వ్యంగ్యం, హాస్యం ఉండేవన్నారు. విద్యార్థులు గురజాడ అప్పారావులా ఎదగాలని ఆకాంక్షించారు. రచనల్లో మార్పు రావాలని, సమాజంలో చైతన్యం పెరగాలని ఆమె ఆకాంక్షించారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల ఉత్సవాల కన్వీనర్, 'జెండాపై గురజాడ' నాటక రచయిత రామతీర్థ మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకం సృష్టికర్తకు నివాళులర్పిస్తున్నానని తెలిపారు. రేపటి తరానికి అభివృద్ధి ప్రణాళిక కన్యాశుల్కంలో పొందుపర్చారన్నారు. జెండాపై గురజాడ రాష్ట్రంలో ప్రదర్శించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆడపిల్లల్లో భాష, సాంఘిక సంస్కరణలలో మార్పులు రావాలన్నారు. స్త్రీలు విద్య, ఉపాధి రంగాల్లో సమాజానికి ఇంకా దూరంగా ఉన్నారన్నారు. దేశమంటే మట్టికాదోయ్... దేశమంటే మనుషులోయ్ అనే భక్తిగీతం ప్రపంచ భక్తిగీతంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26, 27 తేదీల్లో విజయనగరం, విశాఖ వేదికగా గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయోత్సవాలను నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంచియన్నది మాల అయితే.. మాల నేనవుతానని గురజాడ చెప్పారని ఆయన గుర్తుచేశారు. జిల్లా పౌరసంబంధాల అధికారి డి.రమేష్ జ్యోతిప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. డప్పు శ్రీను రాసిన ఎంతో చక్కనివాడు, వందేళ్ల పైబడి ముందుచూపు ఉన్నవాడు వెలుగు జాడ ఓ గురజాడ.. అందుకో వందనాలు అనే గీతాన్ని గురజాడ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శ్రావ్యంగా ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణాజీ, రచయిత్రి జగద్దాత్రి, సాహితీ స్రవంతి ప్రతినిధి చీకటి దివాకర్, పెద్దింటి అప్పారావు, పి.వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

బండెడు అభిమానం



నాటుబండిపై ఊరేగింపుగా తీసుకెళ్తున్నది బలిజిపేట మండలం చెల్లెంపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు కె.శ్రీనివాసరావును. ఆయన పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషిచేశారు. పిల్లలకు చక్కని విద్యాబోధన చేశారు. చదువుకు బాటలు వేశారు. ప్రయోజకులయ్యేలా దిశానిర్దేశం చేశారు. పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దారు. అలాంటి ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లిపోతుండడంతో మనసులో బాధను చంపుకుంటూనే గ్రామస్తులు 'బండె'డు అభిమానం చూపారు. ఎడ్ల బండిపై గ్రామమంతా ఊరేగింపు చేశారు. దుశ్శాలువలతో సత్కరించి హారుతులు పట్టారు. విద్యాప్రదాత అంటూ కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

- బలిజిపేట రూరల్

భారతీయ వైభవానికి యజ్ఞాలే మూలం

- ఉత్తరాంధ్ర సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనంద సరస్వతి



యాగశాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న శ్రీనివాసానంద సరస్వతి

పార్వతీపురంటౌన్: భారతీయ వైభవానికి యజ్ఞాలే మూలాధారమని ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు, పొందూరు ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. భగవద్గీతలో కృష్ణుడు చెప్పినట్టుగా ఒక యజ్ఞం సఫలీకృతం అయ్యిందంటే అక్కడ వర్షం కురుస్తుందన్నారు. పార్వతీపురం పట్టణంలో హోమసహస్ర చండీయాగం ప్రారంభించిన రోజు నుంచి ఉత్తరాంధ్రాలో విస్తారంగా వర్షాలు కురవడమే దీనికి నిదర్శనమన్నారు. యాగంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనం ఆచరిస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మన రుషులు వేదాలలో ఎప్పుడో చెప్పారన్నారు. ఈ విషయాలను మనం గుర్తించలేకపోయినప్పటికీ విదేశీయులు మన వేదాల్లో విషయాలను శాస్త్ర సాంకేతికంగా మార్చి తిరిగి మనకే అందిస్తున్నారన్నారు. దీనిని భారతీయులు గమనించాలని కోరారు. కార్యక్రమంలో యాగ కర్తలు మలిచేటి బాలిరెడ్డి, మునమ్మ, రాజీవ్‌రెడ్డి, కాళిదాసు శర్మ తదితరులు పాల్గొన్నారు.

21న పారాదిలో సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

తెర్లాం రూరల్:

బొబ్బిలి మండలం పారాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 21న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక నిర్వహించనున్నట్టు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పువ్వల శ్రీని వాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్స్ జిల్లా జట్ల ఎంపికకు సంబంధించి 1–1–2002 తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. జిల్లా జట్లకు ఎంపికై న క్రీడాకారులు వచ్చే నెల 1 నుంచి 3 వరకు ఒంగోలులో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా జట్ల ఎంపికకు హాజరై య్యే విద్యార్థులు తప్పనిసరిగా వారి ఆధార్‌కార్డు తీసుకొని రావాల ని శ్రీనివాసరావు కోరారు.

సురభి 'సెల్'చల్

- సీతమ్మధారలో సెల్‌పాయింట్ షో రూం ప్రారంభం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సురభి, ఎండీ మోహన్ పాండే, బాలాజీ పాండే

సీతమ్మధార (విశాఖఉత్తర):

జెంటిల్‌మన్ ఫేమ్ సురభీ నగరంలో హల్‌చల్ చేసింది. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన సెల్‌పాయింట్ షోరూం ప్రారంభం కార్యక్రమంలో సందడి చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌పాయింట్‌లో అన్ని మోడళ్ల మొబైల్స్ ఉన్నాయన్నారు. షోరూం ఎం.డి. మోహన్‌పాండే మాట్లాడుతూ 2001లో నగరంలో డైమండ్ పార్కు వద్ద తమ మొట్ట మొదటి షోరూంను ప్రారంభించామన్నారు. నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు 69వ షోరూం ప్రారంభించే స్థాయికి చేరుకున్నామన్నారు. నాణ్యత కలిగిన ఫోన్లు అమ్మకాలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నామన్నారు. 2018లో 100వ షోరూం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నమన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు తమ షోరూంలు ఉన్నాయని తెలిపారు. షోరూంలో మొదటి మొబైల్ కొనుగోలు చేసిన వినియోగదారునికి నటి సురభి చేతులమీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలాజీ పాండే, పాడేరు డీఎఫ్‌వో రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం | ఆదివారం | ఆగస్టు | 20 | 2017
సాక్షి



వధువు కావలెను

'జరగాలి పెళ్లి.. మళ్లీమళ్లీ'.. అంటూ యమలీల సినిమాలో తోటరాముడు కవిత రాస్తాడు. ఒక్క పెళ్లికే దిక్కులేదు.. మళ్లీ మళ్లీనా అంటూ ప్రసాద్‌లు.. అదేనండీ పెళ్లికాని ప్రసాద్‌లు నిట్టూరుస్తున్నారు. పుట్టేది పాపాయని తెలిస్తే చాలు పాపభీతి లేకుండా గర్భంలో చిదిమేస్తున్నారు. ఆ పాపమే వెంటాడుతోంది.. అమ్మాయిల జనాభా తగ్గిపోతోంది.. మమ్మల్ని బ్రహ్మచారుల్ని చేసేస్తోంది.. అంటూ వాపోతున్నారు. అమ్మాయిలిప్పుడు ఆషామాషీగా లేరు. అన్ని రంగాల్లో అద్భుతంగా దూసుకుపోతున్నారు. ఒకప్పుడు పెళ్లి సంబంధం కుదరాలంటే అబ్బాయిదే తుది నిర్ణయం.. ఇప్పుడు సీను మారింది.. అమ్మాయి తలూపితేనే పెళ్లి బాజా మోగుతుంది. పాపం.. పెళ్లి కాని ప్రసాద్‌లు..

– విజయనగరం మున్సిపాలిటీ




- పెరుగుతున్న పెళ్లికాని ప్రసాద్‌లు
- పడిపోతున్న ఆడపిల్లల జనాభా
- వధువుల కొరతతో నానాపాట్లు
- మారిన అమ్మాయిల ప్రాధాన్యాలు
- నచ్చిన అర్హతలుంటేనే ఆమోదం

SUNDAY SPECIAL

పాత రోజుల్లో అమ్మాయిలకు పదహారొస్తే.. అబ్బాయిలకు ఇరవై ఏళ్లొస్తే పెళ్లి కానిచ్చేవారు. ఇప్పుడా పరిస్థితే లేదు. పెద్ద చదువులు చదవాలి. చక్కని ఉద్యోగంలో చేరాలి. జీవితంలో స్థిరపడాలి.. అంటూ నేటి యువత పెళ్లిని పట్టించుకోవడం లేదు. ఆలస్యం అమృతం విషం.. అన్నట్టు పుణ్యకాలం కాస్తా గడిచిపోతోంది. వయసు మీరిపోతోంది. అమ్మాయిలు దొరకడం దుర్లభమవుతోంది. పెరిగిపోతున్న ప్రాధాన్యాలే అడ్డుగోడగా నిలుస్తుండటంతో యుక్తవయసు కాస్తా కరిగిపోతోంది. జోడీ దొరక్క లేటు వయసులో మూడుముళ్లు పడితే ఆనందం దూరమవుతుంది. డిమాండ్ల విషయంలో మిస్సమ్మలేమీ మినహాయింపు కారు.

2011 జనాభా లెక్కల ప్రకారం..

జిల్లా జనాభా	23 లక్షల 44వేల 474
పురుషులు	11 లక్షల 61వేల 477
స్త్రీలు	11లక్షల 82వేల 997
స్త్రీ, పురుష నిష్పత్తి	1000 :1088



అమ్మాయిల హవా

మంచి రంగు, అందం, చదువు, ఉన్నత కుటుంబానికి చెందిన అమ్మాయిలైతే వరుల కోసం వెతకాల్సిన పరిస్థితులు తగ్గిపోతున్నాయి. అలాంటి వధువుల కోసం మధ్యవర్తులెందరో దుర్భిణి పెట్టి అన్వేషిస్తున్నారు. మంచి కుటుంబం, విదేశీ సంబంధం అంటూ అమ్మాయి తరపు వారిని ఒప్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు. అబ్బాయి ఉన్న తల్లిదండ్రులైతే మంచి కోడలి కోసం పలువురిని వాకబు చేస్తున్నారు. ఏ పెళ్లికో... శుభకార్యానికి వెళ్లినా సరే అక్కడ కనీసం నలుగురైదుగురు తండ్రులు, తల్లులు మంచి సంబంధం, అందంగా ఉంటే అమ్మాయి కావాలంటూ ఎదుటి వారితో సంభాషిస్తుండటం సాధారణమైపోయింది. అమ్మాయి బాగుంటే చాలు.. కట్నం ప్రసక్తే లేదన్న రాజీ ధోరణులు ఆహ్వానించతగిన పరిణామం. ఉన్నత విద్య, మంచి ఉద్యోగం ఉన్న వరుడు తారసపడే వరకు యువతులు ఇప్పుడు భరోసాగా ఉంటున్నారు. మిగతా వారితో పోలిస్తే స్వతంత్ర భావాలున్న వారు పెళ్లికి తొందరపడటం లేదు. భాగస్వామి ఎంపికలో రాజీలేని ధోరణి అవలంబిస్తున్నారు. ఎటొచ్చి మధ్య తరగతి యువకులకే పెళ్లి పెద్ద సమస్యగా మారింది.

- 2011 జనాభా లెక్కల ప్రకారం 6 ఏళ్లలోపు వయసున్న బాల, బాలికల వివరాలు పరిశీలిస్తే బాలికల సంఖ్య కంటే బాలుర సంఖ్య తక్కువగా ఉండటం భవిష్యత్‌లో ఎదురయ్యే ఇబ్బందులను సూచిస్తోంది.
- అప్పటి జనాభా లెక్కల ప్రకారం 2లక్షల 41వేల 657 మంది ఉంటే.. బాలికల సంఖ్య లక్షా 18వేల 387, బాలుర సంఖ్య లక్షా 23వేల 300 ఉన్నారు. ఈ జనాభా లెక్కలు గణన చేసి ఆరేళ్లు పూర్తివుతుండగా.. ప్రస్తుతం మరింత వ్యత్యాసం ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.
- బాలికల సంఖ్య మరింత తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉంటాయని, భవిష్యత్‌లో పురుషులకు పెళ్లి కావాలంటే కాస్త ఇబ్బందులు పడే పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

ఆలస్యమైతే అనర్థాలు

పెళ్లి ఆలస్యం అయ్యేసరికి తల్లిదండ్రుల్లో ఒకటే ఆందోళన. ఇంటా, బయటా రకరకాల వ్యాఖ్యానాలు ఎదుర్కోవలసి ఉంటుందనే ఆవేదన. అనేక కొత్త సమస్యలు చుట్టుముడుతుంటాయి. వీటిలో శారీరక, మానసిక సమస్యలుంటాయి. బరువు పెరగటమో... బక్క చిక్కటమో.. వెంట్రుకలు రాలిపోవటం.. మారే జీవనశైలితో ఆరోగ్య సమస్యలు దాడి చేసే ప్రమాదం ఉంది. సంతాన పరంగా కూడా సమస్యలు ఎదరవుతాయి.

మళ్లీ కన్యాశుల్కం!

ఒకప్పుడు ఆడపిల్లలను కన్యాశుల్కం రూపంలో డబ్బులిచ్చి కొనుక్కునే వారు. ఆ తర్వాత పెళ్లికొడుకులకు ఆడపిల్లల తండ్రులు కట్నం రూపంలో ఇవ్వడం మొదలైంది. కానీ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం మళ్లీ కన్యాశుల్కం రోజులొచ్చినా ఆశ్చర్యపడనక్కర్లేదు. ఆడపిల్ల పుడితే నట్టింట మహాలక్ష్మి వెలిసిందనే రోజుల్లోంచి... పుట్టింది ఆడ శిశువైతే వదిలించుకోవటమేలా అనే దౌర్భాగ్యపు ఆలోచనలే ఇందుకు కారణం. పురిట్లోనే అంత మొందించే విష సంస్కృతి పెరిగిపోవడంతో ఏ ఏటికాయేడు అమ్మాయిల సంఖ్య తగ్గిపోతోంది. ఎదురు కట్నం ఇచ్చి అమ్మాయిలను వెతుక్కోవలసిన రోజులొచ్చేశాయి. ఇప్పటికే కొన్నిచోట్ల ముప్పై నుంచి నలభై ఏళ్ల వయసు మీద పడుతున్నా నుదుట బాసికం కట్టుకునే యోగానికి నోచుకోలేకపోతున్నామని మదనపడుతున్నారు. పెళ్లెప్పుడవుతుంది బాబూ.. నీకు పిల్లయాడ దొరుకుతుంది బాబూ అంటూ ఆట పట్టిస్తుంటే ఉడుక్కుంటున్నారు.

మ్యారేజి బ్యూరోలకు గిరాకీ

కాలం ఎన్నో మార్పులు తెచ్చినట్టు పెళ్లి విషయంలో కొత్త సంస్కృతి ఊపందుకుంది. మధ్యవర్తులు, పెళ్ళిళ్ల పేరయ్యలు తగ్గారు. వీదికో మ్యారేజ్ బ్యూరో వెలిసింది. వధూవరులకు మంచి సంబంధాలు చూసి పెడతామంటూ జోడిని వెతికి పెడుతున్నారు. తల్లిదండ్రులు కూడా మంచి సంబంధం కోసమంటూ ప్రొఫైళ్లతో వెళ్లి మ్యారోజ్ బ్యూరోలు, వివాహ వేదికలను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు ఆధునిక సమాజంలో మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో వధూవరుల ప్రొఫైళ్లు కూడా పెరిగిపోతున్నాయి. తమకు నచ్చిన భాగస్వామి ఎంపిక కోసం అమ్మాయిలు, అబ్బాయిలు అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తున్నారు. ఆన్‌లైన్‌లో క్లిక్ చేయటం, వివాహ పరిచయం వేదికల వైపు మొగ్గ చూపటం ఇటీవల బాగా పెరిగింది.



అమ్మాయిలు అవునంటేనే..

గతంలో తల్లిదండ్రులు కుదిర్చే వివాహాలకు అమ్మాయిలు మారు మాట్లాడకుండా అంగీకరించేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. సరైన జోడీ కావాలని స్వేచ్ఛగా అడుగుతున్నారు. ఎక్కువగా వాళ్లే వరుడి ఎంపికలో భాగస్వామి అవుతున్నారు. ఉన్నత చదువులు, విదేశీ ఉద్యోగం, ఆర్థిక పరిస్థితులు తెలుసుకుని జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుంటున్నారు. **– ఎం.రాజు**, మధ్యవర్తి, విజయనగరం.

భరోసా ఇచ్చే భాగస్వామి కోసం..

పుట్టింట్లో నచ్చినట్టు స్వేచ్ఛగా ఉండే అమ్మాయిలు.. అత్తవారింట్లో కూడా అదే వాతావరణాన్ని కోరుకుంటున్నారు. ఈ తరహా భరోసా ఇచ్చే భాగస్వామి కోసం తమ ఆలోచనలను నిర్భయంగా చెప్పేందుకు వెనుకాడటం లేదు. ఉన్నత చదువులు అభ్యసిస్తున్న అమ్మాయిలు వచ్చేవాడు తమ కంటే మెరుగైన చదువు, ఉద్యోగం ఉండాలని చూస్తున్నారు. అలాంటి వ్యక్తి తారసపడితేనే అంగీకరిస్తున్నారు. అందానికి ప్రాధాన్యమిస్తూనే ఉద్యోగం, కుటుంబ స్థితిగతులు, ఆస్తిపాస్తుల ఆధారంగా తుది నిర్ణయానికి వస్తున్నారు. ఎగువ మధ్య తరగతిలో ఎక్కువగా కనిపించే ఈ పోకడ ఇటీవల కాలంలో మధ్య తరగతికి పాకింది.



జాప్యం చేస్తే తిప్పలే

గతంలో పెళ్లీడు దాటిన వారు అరుదుగా కనిపించేవారు. కుటుంబ భారం, బాధ్యతలతో పెళ్లి వాయిదా వేసుకునేవారు. ప్రస్తుతం చదువు, ఉద్యోగం, ఆర్థికంగా నిలదొక్కుకోవటం లాంటి కారణాలు చెబుతూ పలువురు యువకులు వయసు మీద పడుతున్నా పెళ్లి ధ్యాస మరిచిపోతున్నారు. ఏ వయసులో జరగాల్సిన ముచ్చట అప్పుడు జరిగితేనే బాగుంటుంది.. లేకపోతే కోరుకున్న సంబంధం దొరకటం కష్టం. ఆ తర్వాత పరిస్థితిని బట్టి సర్దుకుపోవలసి ఉంటుంది. **– బి.నారాయణరావు**, సీనియర్ సిటిజన్, విజయనగరం



పాడి పశువులకు గడ్డి వేస్తున్న చంద్రునాయుడు దంపతులు

'ఆడుతూ పాడుతూ పనిచేస్తుంటే అలుపూ సొలుపు ఏమున్నది.. ఇద్దరమొకటై చేయి కలిపితే ఎదురేమున్నది..మనకు కొదవేమున్నది'.. అన్నాడొక కవి. ఆ దంపతులు ఇప్పుడదే చేస్తున్నారు. పాడిని నమ్ముకుంటే ప్రగతి.. అని నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సొంత పొలంలోనే దాణా పండిస్తున్నారు. పాల దిగుబడిలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నాయుడువలసకు చెందిన చంద్రునాయుడు దంపతుల విజయగాథ ఇది.

-రామభద్రపురం

- పది పశువులతో పాడి పరిశ్రమ
- రోజుకు 80 లీటర్ల పాల దిగుబడి
- నెలకు రూ.40 వేల ఆదాయం
- సొంత పొలంలో పశుగ్రాస పెంపకం
- చంద్రునాయుడు దంపతుల విజయగాథ

అదిరిందయ్యా చంద్రం

ఆలోచనలుంటే సరిపోదు.. ఆచరణ కావాలి. అంకితభావం ఉండాలి. అవి పుష్కలంగా ఉన్నాయి కాబట్టే చంద్రునాయుడు సృజనాత్మకంగా ఆలోచించాడు. తగినంత చదువు లేకపోయినా నిరాశ నిస్పృహలకు లోనవలేదు. రూ.5 లక్షల వరకు వెచ్చించి 10 మేలు జాతి పాడి పశువులను కొనుగోలు చేశాడు. భార్యతో కలిసి నిరంతరం కష్టపడుతూ రోజుకు 80 లీటర్ల వరకు పాల దిగుబడి సాధిస్తున్నాడు. నెలకు రూ.40 వేలు ఆర్జిస్తున్నాడు. సొంత పొలంలోనే పాడి పశువులను పెంచుతున్నాడు. అందులోనే ఎకరా పొలంలో పశుగ్రాసాన్ని సాగుచేసి మేతగా అందిస్తూ అధిక పాల దిగుబడి సాధిస్తున్నాడు.



సైలోఫిట్‌లో గడ్డి ముక్కలు వేశాక పేడతో అలికిన దృశ్యం

సైలోఫిట్లతో తగ్గిన ఖర్చు

వేసవిలో దాణా ఖర్చు తగ్గించుకునేందుకు రెండు సైలోఫిట్‌లను ఏర్పాటు చేసుకున్నాడు. వాటిలో జొన్న గడ్డి మొక్కలతో సొంతంగా దాణా తయారు చేసుకుంటూ ఖర్చు తగ్గించుకుంటున్నాడు. పశుసంవర్ధక శాఖ ఒక్కొక్క సైలోఫిట్‌కు రూ.17 వేలు ఇవ్వడంతో నిర్మించాడు. యాభై శాతం రాయితీపై చాప్ కట్టర్ యంత్రం తీసుకొని సొంత పొలంలో సాగు చేస్తున్న మొక్క జొన్నను ముక్కలుగా చేసి సైలోఫిట్‌లో వేసి దాణా తయారు చేసుకుంటున్నాడు. మండల పశువైద్యాధికారి దీన కుమార్ సలహాలు, సూచనలు పాటిస్తూ పాడి పెంపకంలో రైతులు, నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

సొంత పొలంలో పెంచుతున్న పశుగ్రాసం



పాలు పితుకుతున్న చంద్రునాయుడు భార్య





దాణా కలుపుతున్న చంద్రునాయుడు

సైలోఫిట్‌లో దాణా తయారీ విధానం

సైలోఫిట్ నిర్మాణానికి పశు సంవర్ధకశాఖ వారిని సంప్రదిస్తే రూ.17 వేలు మంజూరు చేస్తారు. ఆ మొత్తంతో సైలోఫిట్ నిర్మించుకొని దానిలో మొక్కజొన్న గడ్డిని చాఫ్ కట్టర్ యంత్రంతో ముక్కలుగా కత్తిరించాలి. అవి రెండు గంటల పాటు ఆరిన తరువాత మినరల్ మిక్చర్ బెల్లం, పెరుగు వేసి మొత్తం కలపాలి. కలిపిన మిశ్రమాన్ని సైలోపిట్‌లో వేయాలి. లోపల గాలి తగలకుండా గట్టిగా దట్టించాలి. దానిపై ఎండు గడ్డి వేయాలి. మట్టితో అలికి టార్పాన్ వేసి ఎగరకుండా తాడుతో కట్టాలి. వర్షం నీరు లోపలికి వెళ్లకుండా చేసి 60 రోజులు తరువాత దాన్ని వాడుకోవాలి. రోజుకు సరిపడినంత తీసి మళ్లీ గట్టిగా కట్టాలి.



ఆనందంగా ఉన్నాం

పాడితోనే ఉపాధి పొందుతున్నాను. పాడి పశువులను నమ్ముకొని కష్టపడితే మంచి ఆదాయం సంపాదించవచ్చు. కూలీలపై ఆధారపడకుండా నేను, నా భార్య కలసి సొంతంగా మేపుకొంటున్నాం. నెలకు రూ.40 వేలు సంపాదిస్తున్నాను. నా కుటుంబంతో ఆనందంగా బతుకుతున్నా.

–ఎ.చంద్రునాయుడు, నాయుడువలస

సూచనలు ఇస్తున్న పశువైద్యాధికారులు



పశువైద్యుల సూచనలతో మేలు



పశువైద్యాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే బాగుంటుంది. సొంత పొలంలో పశుగ్రాసాన్ని పెంచుకుంటే మంచిది. అలా అయితే దాణాఖర్చు తగ్గుతుంది. పశుగ్రాసం మేపడంతో పాలు దిగుబడి పెరిగి అధికాదాయం పొందవచ్చు.**– దీనకుమార్**, పశువైద్యాధికారి, రామభద్రపురం